# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 5 ఫిబ్రవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఇంకెప్పుడు ప్రిపేరవుతరు?

**2 నిమిషాలకే సభ వాయిదానా? అధికారంలో ఉన్నా ప్రిపేర్ కాలేరా?**



హైదరాబాద్, ఫిబ్రవరి 4: అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయటం ఏమిటని మాజీ మంత్రి హరీశ్‌రావు మంగళవారం ఎక్స్‌వేదికగా నిలదీశారు. క్యాబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతున్నదని, సబ్జెక్టు నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరడం హాస్యాస్పదంగా ఉన్నదని పేర్కొన్నారు. 'నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ ప్రిపేర్ కాలేదు. నేడు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు. ఇంకెప్పుడు ప్రిపేరవుతరు?' అని చురకలంటించారు.



# బీసీలకు 42% సీట్లు

**ఫిబ్రవరి 4 : తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చితీరుతుంది**

**ప్రతిపక్షాలు కూడా అందుకు సిద్ధమా**

**రాజ్యాంగ సవరణతోనే చట్టం చేసే అవకాశం**

**2011 జనాభా లెక్కలు తప్ప ఇంతవరకు అధికారిక లెక్కలే లేవు**

**మోదీ ప్రధాని అయ్యాక జనాభా లెక్కలే లేవు**

**కుల సర్వే నివేదికకు సభ ఆమోదం**

**దేశవ్యాప్తంగా కుల సర్వేను నిర్వహించాలి**

**అసెంబ్లీలో తీర్మానం.. కేంద్రానికి పంపించిన ప్రభుత్వం**

**ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం.. శాసనసభ నిరవధిక వాయిదా**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలని.. కానీ అలా అవకాశం లేకపోతే పార్టీపరంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తుందని ఈ వేదిక నుంచి తను మాటిస్తున్నానని ఆయన అన్నారు. ఈ విషయంలో తను పీసీసీ అధ్యక్షుడి మాట తీసుకునే ఈ సభకు వచ్చానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు ఇస్తుందని.. ఇది తమ కమిట్మెంట్ అని.. మరి బీఆర్ఎస్, బీజేపీ 42 శాతం సీట్లు ఇస్తా యా అని ప్రశ్నించారు. 'చట్టబద్ధంగా అవకాశం వచ్చినప్పుడు ఇద్దాం. కానీ రాజకీయంగా, నైతికంగా కట్టుబడి 42 శాతం సీట్లు బలహీన వర్గా లకు సీట్లు ఇద్దాం.. ఇందుకు ఈ మీ రెండు పార్టీలు సిద్ధమా లేదా అసెంబ్లీ వేదికగా చెప్పాలి అని సీఎం చాలెంజ్ చేశారు. కుల సర్వే-2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. దేశం లో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటివ రకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందని సీఎం తెలిపారు. 1931 తర్వాత దేశంలో ఇప్పటివరకు బలహీనవర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదన్నారు. అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను – మిగతా 2వ పేజీలో

# అపోహలు వద్దు

**బీసీ జనాభా అంకెలపై అనుమానాలొద్దు**

**సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం**

**అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** కులగణన సర్వే నివేదికపై మంగళవారం అసెంబ్లీ వాడివేడి చర్చ జరిగింది. 2014లో బీఆర్ఎస్ చేసిన సమగ్ర సర్వేతో పోల్చితే, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనలో బీసీల సంఖ్య తగ్గిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేసిన అభ్యంతరాలపై ప్రభుత్వం దీటుగా సమాధానం చెప్పింది. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో జనాభా ఎక్కడా తగ్గలేదన్నారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో 3.70కోట్ల మంది జనాభా ఉన్నట్టు – మిగతా 2వ పేజీలో

# కాళ్మొక్కుతాం.. మా ఇళ్ల ను కూల్చొద్దు



## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో 29 ఇండ్ల కూల్చివేత

## నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండలో తీవ్ర ఉద్రిక్తత

**చారకొండ, ఫిబ్రవరి 4:** జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ముందస్తు గా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పేద ల ఇండ్లను అధికారులు కూల్చివేశారు. "మీ కాళ్లు మొక్కుతం సారూ.. మా ఇళ్లను కూల్చకండి..." అంటూ బాధితులు పోలీసుల కాళ్ల పై పడి ప్రాథేయపడినా పట్టించుకోలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రం నుంచి మర్రిపల్లి గ్రామానికి 1.2 కిలోమీటర్ల దూరం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి అధికారులు సర్వే చేశారు. దీని లో భాగంగా 29 ఇళ్లను కూల్చివేయాల్సి వస్తుందని గుర్తించి మార్కింగ్ చేశారు. తమ ఇళ్ల మీదుగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టవద్దని బాధితులంతా నాలుగేళ్లుగా అధికారులు, ప్రజాప్రతిని ధుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సుమారు 400మంది పోలీసుల భారీ బందోబస్తు మధ్య అధికారులు 29 ఇళ్లను జేసీబీలతో నేలమట్టం చేశారు. 29 ఇళ్లకు ప్రభుత్వం ఇంటిస్థలం, నిర్మాణం ఆధారంగా పరిహారాన్ని ప్రకటించింది. అయితే గుండె అనసూయ, గుండె బాలయ్య, కనక గిరిజ, గుండె రామస్వామి, నూనె విష్ణు..5 మంది బాధి తులు మాత్రం పరిహారం తీసుకునేందుకు నిరాకరిం చారు. అయినా అధికారులు వారిని ఒప్పించ కుండా..ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేశారు. ఈక్రమంలో బాధిత కుటుంబాల చిన్నా రులు, వృద్ధులు, దివ్యాంగులు వాహనాలకు అడ్డుత గిలినా వారిని అక్కడినుంచి లాక్కెళ్లి మరీ ఇళ్లను కూల్చే శారు. దీంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బాధితులందరిని వెల్దండ పోలీస్ స్టేషన్‌కు తరలించి ఇళ్లల్లోని సామగ్రిని, దగ్గర్లోని రైతు వేదికలకు తరలించారు. కూల్చివేతల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక ఎస్సై శంశు ద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మిగతా రాష్ట్రాల కంటే ముందే ఎస్సీ వర్గీకరణ చేస్తాం

**వర్గీకరణ బిల్లును సభలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి**

**దశాబ్దాల కల సాకారం: మంత్రి దామోదర రాజనర్సింహ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే ముందే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నారని.. సుప్రీం కోర్టు తీర్పు మేరకు వర్గీకరణకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం అన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రకటన సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. దళితులకు అన్ని రంగాల్లో అపార అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని.. తాను 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని.. తన రాజకీయ జీవితంలో నాకు ఆత్మ సంతృప్తిని కలిగించిన రోజు ఇదేనని పేర్కొన్నారు. ఇలాంటి అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. చరిత్ర పుటల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. వర్గీకరణకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టిం దన్నారు. అతితక్కువ సమయంలో సంక్లిష్టమైన సమస్యకు పరిష్కారం చూపడానికి కృషి చేసిన అందరికీ – మిగతా 2వ పేజీలో



# అందని రైతుభరోసా!

**పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు**

**జిల్లాలో 21 గ్రామాలకే పెట్టుబడి సాయం**

**3,99,774 ఎకరాలుగా గుర్తింపు**


**సాగుకు యోగ్యం కానివి 6,869 ఎకరాలు**

**472 గ్రామాల రైతులకు అందని భరోసా**

**మెదక్, ఫిబ్రవరి 4:** ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం కొందరికే అందింది. రైతు భరోసా కింద ఈసారి ప్రభుత్వం ఒక్కో ఎకరాకు తొలి విడతలో రూ.6వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. గత డిసెంబర్ 26న రైతుభరోసా పథకాన్ని ప్రారంభించినా ఆ రోజున బ్యాంకులకు సెలవు కావడంతో 27న ఉదయం నుండి లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము జమైంది. అర్హులైన రైతులందరికీ ఒకేసారి కాకుండా మండలానికి ఒక గ్రామం చొప్పున అధికారులు ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల ఖాతాల్లో మాత్రమే ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని జమ చేసింది. మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,99,774 ఎకరాలకే భరోసా అందనుంది. ఈ మేరకు అధికారులు సాగు భూమి లెక్క తేల్చారు. అయితే ఇందులో 5-10 శాతం మాత్రమే రైతులకు భరోసా అందుకోగా ఇంకా పెద్ద సంఖ్యలో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో వ్యవ సాయానికి ఆర్థిక సాయాన్ని అందించాలని కోరుతున్నారు.

**జిల్లాలో 472 గ్రామాలకు అందని భరోసా..**

మెదక్ జిల్లాలో మొత్తం 4,06,643 ఎకరాల భూములుండగా అందులో 3,99,774 ఎకరాలు మాత్రమే సాగుకు యోగ్యంగా ఉన్నట్లు అధికారులు తేల్చారు. 6,869 ఎకరాలు సాగుకు యోగ్యం కానివని నిర్ధారించారు. గత ఏడాది సుమారు 3.94 లక్షల ఎకరాలకు రూ.194.54 కోట్ల రైతు భరోసా అందించారు. అయితే ఈసారి భరో సా జిల్లాలోని 21 మండలాల్లోని 493 గ్రామాలుండగా మండలా నికో గ్రామాన్ని ఎంపిక చేయడంతో కేవలం 21 గ్రామాలకు గాను 14,819 మందికి రూ.14.52 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారు. ఇంకా 472 గ్రామాల్లోని రైతులకు అందాల్సి ఉంది – 2వ పేజీలో



# మాది అధికారిక సర్వేనే

- సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 61శాతం
- ఇప్పుడు సర్వే చేసిన ఆఫీసర్లే.. అప్పుడు చేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తమ ప్రభుత్వ హయాంలో చేసిన సర్వే అధికారింగానే చేసినట్టు కేటీఆర్ స్పష్టం చేశారు. అందులో పొందుపర్చింది అఫిషియల్ డాటానేనని పేర్కొన్నారు. 2014లో బీఆర్ఎస్ చేసిన సర్వేకు శాస్త్రీయత లేదని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు చేసిన విమర్శలపై కేటీఆర్ సమాధా నం చెప్పారు. అప్పుడూ.. ఇప్పుడూ సర్వే చేసింది అధికారు లేనన్నారు. అధికారిక డాటా కావడం వల్లే ప్రభుత్వ వెబ్‌సైట్లో పెట్టినట్టు వెల్లడించారు. తమ హయాంలో సర్వేలో భాగంగా ఒక్క రోజులోనే 1.03 కోట్ల కుటుంబాలు, 3.63 కోట్ల మంది వివరాలు సేకరించిందని గుర్తుచేశారు. ఆ వివరా ల ప్రకారం బీసీల జనాభా 61 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నారు. నాడు బీసీలు 1.85 కోట్ల మంది (51శాతం)తోపాటు ముస్లిం బీసీలు 10శాతాన్ని కలుపు కుంటే మొత్తం 61శాతం అవుతుందని వివరించారు. అప్పు డు 51శాతం ఉన్న బీసీలు.. ఇప్పుడు 46శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని సొంతపార్టీ ఎమ్మెల్సీలే విమర్శిస్తున్నారన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సీఎం ఈ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారని తామంతా భావించినట్టు చెప్పారు. ఈ సభలో బీసీలకు న్యాయం చేసేందుకు బీసీ సబ్ ప్లాన్‌ను ప్రకటిస్తారని అనుకున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు.

సర్కార్
హైదరాబాద్
బుధవారం, 5 ఫిబ్రవరి, 2025

# అందని రైతుభరోసా!

(మొదటి పేజీ తరువాయి)
యాసంగిలో రైతులకు ప్రభుత్వం రైతు భరోసా అందించింది. అయితే రబీ సీజన్ పనులు ప్రారంభమై నెలరోజులైనప్పటికీ రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే నాట్లు వేసి కలుపు లు కూడా తీస్తున్నారు. జిల్లాలో లక్షలాది మంది రైతులు రైతు భరోసా ఎప్పుడొ స్తుందా అని ఎదురుచూస్తున్నారు.

# తీన్మార్ మల్లన్నపై టీపీసీసీ ఆగ్రహం

**షోకాజ్ నోటీసు జారీకి రంగం సిద్ధం.. ఫిర్యాదులు చేసిన పలువురు పార్టీ నేతలు**

**పరిశీలిస్తున్న క్రమశిక్షణ చర్యల కమిటీ.. రెండు రోజుల్లో షోకాజ్ నోటీసు జారీ**

**బీసీ మీటింగ్ పెట్టి ఇతర కులాలను తిట్టడం ఏంటి?: మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** కులగణన సర్వేలో బీసీ జనాభా లెక్కల విషయంలోను, వివిధ వేదికలపై నుంచి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) చేస్తున్న ప్రకటనలపైన టీపీసీసీ నాయకత్వం ఆగ్రహంతో ఉంది. ఆయనపైన క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వాస్తవానికి కాంగ్రెస్ టికెట్‌పైన ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న.. కొద్దినెలలుగా వివిధ అంశాలపైన పార్టీ విధానాలకు విరుద్ధంగా స్పందిస్తూ వస్తున్నారు. అయినా ఆయన విషయంలో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తూ వస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్.. తాజాగా ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేకు వ్యతిరేకంగానూ తీన్మార్ మల్లన్న మాట్లాడటం పట్ల సీరియస్ అయ్యారు. ఇటీవల బీసీలకు సంబంధించిన ఓ సభలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న.. ఓ అగ్ర కులంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాజాగా కులగణన సర్వే నివేదికను తప్పుపడుతూ నిరసనగా ప్రతిని కాల్చివేశారు. తీన్మార్ మల్లన్న తీరుపైన పార్టీ నేతల్లోనూ ఆగ్రహం వ్యక్తమవుతోంది. పలువురు నాయకులు ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులూ చేశారు. తీన్మార్ మల్లన్న ప్రకటనల పట్ల ఆగ్రహంగా ఉన్న మహేషకుమార్‌గౌడ్.. ఆయనపై చర్యలకు ఉపక్రమించారు. మల్లన్న? న వచ్చిన ఫిర్యాదులపైన ఒకటి రెండు రోజుల్లో క్రమశిక్షణ చర్యల కమిటీ భేటీ అయి.. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు సమాచారం. మరోవైపు..తీన్మార్ మల్లన్న తనను తిడితే స్వాగతిస్తానని, కానీ.. ఓ కులాన్ని తిట్టడం సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గెలుపు ఓటములను ప్రజలు నిర్ణయిస్తారని, వ్యక్తులు కాదన్నారు. కాంగ్రెస్ బీ ఫామ్‌పైన గెలిచిన మల్లన్న తమపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా ఆయన మాట్లాడారు. తీన్మార్ మల్లన్నకు ఇతర కులాలను తిట్టే హక్కు లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆయన పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం సరైంది పేర్కొన్నారు. ఇష్టం లేకుంటే పార్టీ నుంచి వెళ్లిపోవచ్చునన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపుకోసం తనతో పాటుగా తన కుటుంబం మొత్తం పని చేసిందని వెల్లడించారు. ఆనాడు తాము రెడ్డిలం అని ఆయనకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

# ప్రారంభం.. ఆ వెంటనే వాయిదా!

**క్యాబినెట్ భేటీ వల్ల నిమిషంలోనే వాయిదా పడిన అసెంబ్లీ, మండలి**

**మధ్యాహ్నం తర్వాత 2.20 పునఃప్రారంభం**

**కులగణన సర్వేను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి**

**మండలిలో ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

**కులగణన సర్వేకు ఇరుసభల ఆమోదం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రారంభంకాగానే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు.. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు మిగతా మంత్రులందరూ క్యాబినెట్ సమావేశంలో ఉన్నారని తెలిపారు. క్యాబినెట్‌లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేపై చర్చించి నిర్ణయాలను సభలో ప్రకటన చేస్తామని చెప్పారు. అందుకోసం సభను వాయిదా వేయాలని ఆయన స్పీకర్‌ను కోరారు. సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభ మధ్యాహ్నం 2.20 గంటలకు ప్రారంభమైంది. సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలపై సభ్యులు లేవనెత్తిన అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానాలు, స్పష్టత ఇచ్చారు.

**మండలిలోనూ..:** ఉదయం 11 గంటలకు శాసనమండలి ప్రారంభంకాగానే మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మిగతా మంత్రులందరూ క్యాబినెట్ సమావేశంలో ఉన్నారని, క్యాబినెట్‌లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేపై చర్చించి నిర్ణయాలను సభలో ప్రకటన చేస్తామని తెలిపారు. ఈక్రమంలోనే మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మండలిని మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆతర్వాత సభ తిరిగి మధ్యాహ్నం 2.18 గంటలకు ప్రారంభమైంది. సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలపై సభ్యులు లేవనెత్తిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి స్పష్టతనిచ్చారు.

**సామాజిక సర్వే, వర్గీకరణకు ఆమోదం..:** మండలి తిరిగి ప్రారంభమయ్యాక సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే నివేదిక, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సభలో ప్రకటన చేయగా, వీటికి మండలి ఆమోదం తెలిపింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని తీర్మానం చేసింది.

**కులగణన సర్వేకు అసెంబ్లీ ఆమోదం:** సభ తిరిగి ప్రారంభమయ్యాక కులగణన సర్వే-2024 నివేదికపై సీఎం సభలో ప్రకటన చేశారు. వాటిని సభలో ప్రవేశపెట్టారు. కుల సర్వేపై సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రసంగాలు కొనసాగించారు. బీజేపీ నుంచి పాయల్ శంకర్, బీఆర్ఎస్ నుంచి తలసాని శ్రీనివాస్ యాదవ్ సర్వే తీరుపై ప్రశ్నించారు. సాయం త్రం సర్వే నివేదికకు అసెంబ్లీ ఆమో దం తెలిపింది. తెలంగాణ మాదిరిగానే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణ న చేపట్టాలని తీర్మానం చేసింది.

# సమగ్ర కుటుంబ సర్వేకు శాస్త్రీయత లేదు

**బీసీలకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** బీసీలకు న్యాయం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. కులగణన సర్వే వివరాలపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీధర్‌బాబు.. బీసీలకు న్యాయం చేయాలన్న ఆకాంక్షతో తమ ప్రభుత్వం అడుగు ముందు కెళ్తుంటే బీజేపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. బలహీన వర్గాలకు చెందిన బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఎవరు తొలగించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చి తొలగించిందా? అని నిలదీశారు. అంతకుముందు గతం లో బండారు దత్తాత్రేయను బీజేపీ విస్మరించిందని ఆరోపించారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో చేసిన సర్వేపై కూడా ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం చేసిన సర్వేకు శాస్త్రీయత ఎక్కడుందని ప్రశ్నించారు. అప్పటి నివేదికను మంత్రివర్గంలో కానీ, అసెంబ్లీలో కానీ ప్రవేశపెట్టలేదని గుర్తు చేశారు.

# బీసీలకు 42% సీట్లు

(మొదటి పేజీ తరువాయి)
పూర్తిచేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని వివరిం చారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామన్నారు. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని తెలిపారు. రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించామని అన్నారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామని... 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందిం చడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాని సీఎం తెలిపారు.

**శంకర్‌ను ఖరాబ్ చేస్తున్నారు..**

సర్వేలో పాల్గొననోళ్లు వెనకాల నుంచి బీజేపీ ఎమ్మెల్యే శంకర్‌ను పాడుచేస్తున్నరని... ఆయన మంచివాడేనని ఆయనను కూడా ఖరాబ్ చేస్తున్నరని సీఎం అన్నారు. మోదీకి ముందు వరకు జనాభా లెక్కింపు జరిగిందని.. ప్రధానిగా మోదీ వచ్చిన తర్వాత ఇంత వరకు కేంద్రం జనాభా లెక్క లు చేయలేదని, వారికి బీసీలకు సాయంచేయడం వారికి ఇష్టం లేదన్నారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన బీఆర్ఎస్ పార్టీ దాన్ని త్రిజోరీలో దాచిపెట్టి ఎన్నికలప్పుడు ఈ లెక్కలను వాడుకున్నారని అన్నారు. ఎస్‌కేఎస్ అధికార డాక్యుమెంట్ కానేకాదని అన్నారు. ఒక కుటుంబ రాజకీయ ప్రయోజనాల కో సం ఆ డాక్యుమెంట్‌ను దాచుకున్నారని అ న్నారు. మేం 50 రోజుల పాటు సర్వే నిర్వహించి వందకు వంద శాతం పారదర్శకంగా పూర్తిచేశామన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప ఆ తర్వాత అధికారిక లెక్కలు లేవని సీఎం అన్నారు. 2024లో చేపట్టిన సర్వే మాత్రమే అధికారిక డాక్యుమెంట్ అని అన్నారు. ఇలాంటి డాక్యుమెంట్లు చూపిస్తే సమాజాన్ని, సభను తప్పుదారి పట్టించడమేనని తెలిపారు. రాహుల్ గాంధీ ఉక్కు సంక ల్పానికి అందరూ సహకరించాలని కోరారు. అర్థం పర్థం లేని కాగితాలు తీసుకువచ్చి సభను తప్పుదారి పట్టించవద్దన్నారు. 16 లక్షల కుటుంబాల సర్వే చేయలేదని ఆయన తెలిపారు. 3 లక్షల పైచిలుకు కుటుంబాలకు గాను సర్వేలో పాల్గొనని నలుగు రైదుగురు ఇక్కడే ఉన్నారని కేటీఆర్, హరీష్ రావులను చూపుతూ అన్నారు. ఎందుకు వివరాలు ఇవ్వలేదో సమాజానికి క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజల ప్రైవసీని దృష్టిలో పెట్టుకుని సర్వే సమాచారం మొత్తం బయట పెట్టలేమ ని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వే ద్వారా కులగణనకు సంబంధించిన వివరాలన్నింటినీ సభకు అందచేశామని అన్నారు. ప్రతిపక్షం అడగకపోయినా తాము సభలో చర్చ ప్రవేశపెట్టినట్లు ఆయన వెల్లడించారు. చర్చ అనంతరం శాసనసభ కుల సర్వే నివేదికను ఆమోదించింది.

**తీర్మానం..:** తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించింది. ఈ సర్వే రాష్ట్రంలోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులు (బీసీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. రాష్ట్రంలోని వివిధ కులాల మధ్య అసమానతలను తగ్గించడానికి అనుకూల విధానాలు, అపె ్రమటివ్ పాలసీలను రూపొందించడానికి తెలం గాణ ప్రభు త్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉంది. దేశ స్వాతంత్ర్యం నాటి నుంచి ఎదురుచూస్తున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి ఆచరించడం ఆదర్శనీయం. దేశంలోని వివిధ కులా ల సంబంధిత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, తెలంగాణలో నిర్వహించిన విధం గానే దేశవ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానిస్తున్నది.

**సభ నిరవధిక వాయిదా:** కుల సర్వే 2024, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపిన తర్వాత రాత్రి 9.35 గంటలకు అసెంబ్లీని స్పీకర్ నిరవధికంగా వాయిదా వేశారు. మండలిలో రెండు బిల్లులు ఆమోదం పొందిన తర్వాత సభను చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వాయిదా వేశారు.

**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం**

ఫిబ్రవరి 4కు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సభనుద్దేశించి ప్రసంగించారు. ఎస్సీల్లోని ఉప కులాలకు చెందాల్సిన రిజర్వేషన్ల కోసం చాలా కాలంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. కేబినెట్ ఆమోదం, వెంటనే అదే రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందడం గొప్ప విషయమన్నారు. ఇది తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా ఆయన అభివర్ణించారు. ఏటా ఫిబ్రవరి 4ను గుర్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంత్రులు, కేబినెట్ ఉప సంఘం, అధికారులు ఎంతో శ్రమించి ఈ వ్యవహారానికి చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేశారని వారందరనీ అభినందనలు తెలిపారు. మంత్రులు, సభ్యులు కేటీఆర్, అక్బరుద్దీన్ ఒవైసీ, కూనంనేని, పాయల్ శంకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, కడియం శ్రీహరి, వివేక్, వేముల వీరేశం, లక్ష్మణ్ కుమార్, మం దుల శామేలు, లక్ష్మీకాంతరావు, కాలే యాదయ్య, రాకేష్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ సహా పార్టీలకతీతంగా సభ్యులంతా చర్చలో పాల్గొని మద్ద తు తెలిపారని, వారం దరికీ అభినందలు అన్నారు. సభ్యులంతా విజ్ఞత ప్రదర్శించి జఠిలమైన సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు సహకరించారని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమీలేయర్ విధానాన్ని తిరస్కరించడం ద్వారా భవిష్యత్తులో సమస్య లేకుండా ఏబీసీ కేటగిరీ అమలు చేసేందుకు ఆమోదముద్ర వేసుకున్నామని అన్నారు. సభలో ఆమోదంతో పాటు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. వర్గీకరణ అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చట్టబద్ధత తీసుకువచ్చి సంపూర్ణంగా అమలు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. వర్గీకరణ పోరులో ప్రాణాలు కోల్పోయిన వారి ఆశయం నెరవేరేలా చేశామన్నారు. ఇకపై ఎవరూ ఈ అంశంలో త్యాగాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.

రాబోయే జనాభా లెక్కల్లో కులగణనను చేర్చాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. బీసీల కులగణన, ఎస్సీల వర్గీకరణ విషయంలో ఇతర రాష్ట్రాల్లోనూ తెలంగాణ ప్రభుత్వం సహ కరిస్తుందన్నారు. రాత్రి 9.30 గంటలు దాటినా సభను సజావుగా నడిపి ఇంత గొప్ప బిల్లులను ఆమోదించినందుకు స్పీకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎం పేర్కొన్నారు.

**దేశ వ్యాప్తంగా కుల సర్వేను నిర్వహించాలి**

అసెంబ్లీలో తీర్మానం.. కేంద్రానికి పంపించిన ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వేను దేశ వ్యాప్తంగా కూడా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో చర్చ చివ రలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. శాసనసభ ఏకగ్రీవంగా చేసిన, కేంద్రానికి పంపించిన తీర్మానం ఇలా ఉంది..

**మేం రాజకీయాల కోసం కులగణన చేయలేదు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే మా సంకల్పం.. రాష్ట్రవ్యాప్తంగా బీసీలు 56 శాతం, ఎస్సీలు 17.46 శాతం ఉన్నారు. మొత్తంగా 73.5 శాతం ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం.. సిరిసిల్లలో ఉప ఎన్నిక వస్తుందా? ఎందుకు?.. అక్కడి ఎమ్మెల్యే కేటీఆర్ ఆత్మహత్య చేసుకుంటారా? – ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (కమిటీ హాలులో మీడియాతో సీఎం చిట్‌చాట్)**

# అపోహలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)
తెలిందన్నారు. 3.54కోట్ల మంది ప్రజలు సర్వేలో పాల్గొన్నట్లు వివరించారు. అంకెలపై ఎంలాటి అనుమానాలు అవసరం లేదన్నారు. ప్రజల్లో అపోహలను సృష్టించొద్దని హితవు పలికారు. సద్విమర్శలు చేస్తే తీసుకుంటామని వెల్లడించారు. అవసరమైతే సర్వే జరిగిన తీరుపై ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. అలాగే ఏదైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకోవడానికీ సిద్ధమేనన్నారు. సర్వేలో ప్రతి ఇంటికీ మార్కింగ్ వేసినట్టు వెల్లడించారు. జాతీయ జనగణన కూడా అంత పకడ్బందీగా చేయలేదన్నారు. రిజర్వేషన్ల పెంపు విషయంపై అసెంబ్లీలో తీర్మానం చేసి పంపుదామన్నారు. జనగణన సర్వేలో కులాల వారీగా వివరాలు తెలిసేందుకు అవకాశం ఉండదని ఉత్తమ్ అభిప్రాయపడ్డారు. కులగణన సర్వే ద్వారా బీసీల లెక్క తేలడంతోపాటు వారి ఆర్థిక స్థితులూ తెలిశాయన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం ఈ సర్వే నిర్వహించినట్టు స్పష్టం చేశారు. దీని ద్వారా బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్నామన్నారు.

# మిగతా రాష్ట్రాల కంటే ముందే ఎస్సీ వర్గీకరణ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
అభినందనలు తెలిపారు. ఆనాడుఎస్సీ ఉపకులాల వర్గీకరణకు వాయిదా తీర్మానం ప్రవేశపెడితే తనను సభ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. కానీ ఈనాడు సభా నాయకుడిగా వర్గీకరణ అమలుకుకు సభలో నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు. రంగుల గోడలు.. అద్దాల మేడలు కాదు చివరి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలన్న అంబేద్కర్ ఆశయానికి అనుగు ణంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందుకు సభ్యులందరి సహకారం ఉండాలని కోరుతున్నామన్నారు.

**కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనం**

కాంగ్రెస్ ఎప్పుడూ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరికి విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక అవకాశాలను అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారన్నారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే.. రాష్ట్రంలో తాము అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. ఇది కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. సామాజిక న్యాయం విషయంలో కాంగ్రెస్ భారత రాజకీయ వ్యవస్థలో కీలక పాత్ర పోషించిందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, దామోదరం సంజీవయ్య వంటి నేతలను కీలక పదవులు ఇచ్చిందన్నారు. 1980లో దళిత సమాజాల్లో అలజడి, అసంతృప్తి చెలరేగడంతో ఉద్యమాలు మొదలయ్యా యన్నా రు. రిజర్వేషన్ల అవకాశాలు అన్ని వర్గాలకు సమానంగా రావాలని తెలుగు రాష్ట్రంలో ఉద్యమం జరిగిందన్నారు. చంద్రబాబు హయంలో అమలు చేసిన వర్గీకరణ వల్ల చాలా మంది ఎస్సీ ఉపకులాలకు అవకాశాలు పెరిగాయన్నారు. 2004లో రాజశే ఖర్ రెడ్డి సీఎం అయ్యాక ఉషా మెహ్రా కమిషన్ వేశారన్నారు. రాజ్యాంగ ఫలాలు అందిరికీ అందాలన్నదే కాంగ్రెస్ విధానమన్నారు. చేవేళ్ల డిక్లరేషన్‌లోనూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తమ పార్టీ అధ్యక్షుడు ప్రకటించారన్నారు.

**బీజేపీ కృషి చేసింది: బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఎస్సీ వర్గీకరణకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. వర్గీకరణ కోసం మందృకృష్ణ ఇబ్బందిపడుతుండగా.. ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు.

**మాల, మాదిగలు కలిసుండాలి: సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

వర్గీకరణ ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్గీకరణ జరిగినా రెండు వర్గాలు కలిసి ముందు కెళ్లాల న్నారు. రెండు వర్గాలు కలిసి పోరాడితే హ క్కుల సాకారమవుతాయన్నారు. అలాగే, కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎస్సీ సబ్ ప్లాన్‌ను అమలు చేశారన్నారు. దాన్ని తిరిగి అమలు చేయాలన్నారు.

**దశాబ్దాల కల సాకారం: మంత్రి దామోదర**

ఇదొక చారిత్రక దినమని, మాదిగలు, ఎస్సీ ఉపకులాల దశాబ్దాల కల సాకారం కాబోతోందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 మాసాలకే వర్గీకరణ చేశామన్నారు. మంగళవారం శాపన సభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రి మాట్లాడారు. ఇంకొకరు విమర్శించడానికి వీలు లేకుండా, పారదర్శకంగా వర్గీక రణ చేశామన్నారు. వర్గీకరణ చేయడం చరిత్రను పునర్మించబోతున్నామని స్పష్టం చేసా రు. ఎవరికి తాము వ్యతిరేకం కాదని, అంద రూ కుటుంబ సభ్యుల లాంటి వాళ్లే అన్నా రు. రాబోయో రోజుల్లో వర్గీకరణపై తదుపరి ప్రక్రియను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, సబ్ కమిటీలోని మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు, పొన్నం, సీతక్క, ఎంపీ మల్లు రవికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే నివేదిక**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే వర్గీకరణ జరిగిందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. 59 కులాలను మూడు కేటరిగీలా చేశామన్నారు. అవకాశాలు పొందని, బాగా వెనుకబడిన వర్గాలైన 3లక్షల 20వేల మంది జనాభాను ఒక కేటగిరీగా చేసి.. వారికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. మధ్యస్థంగా లబ్ధి పొందిన కులాలకు 9శాతం, మెరుగైన అవకాశాలను పొందిన వారికి మిగిన రిజర్వేషన్ కల్పించినట్లు చెప్పారు. మాటలు చెప్పడం కాదు, కమిట్‌మెంట్‌తో ఈ వర్గీకరణ చేశామన్నారు. కాంగ్రెస్ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. చరిత్ర నిలిచిపోయే నాయకుడినే దార్శనికుడు అంటారని మంత్రి పేర్కొన్నారు. అనతికాలంలోనే వర్గీకరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఓ దార్శనికుడిగా మంత్రి అభివర్ణించారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ గురించి అడిగితే.. ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి, సంపత్ కుమార్, సండ్ర వెంకట వీరయ్యను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేసారు.

# కులగణన రిపోర్టును తిరస్కరిస్తున్నాం

**రాష్ట్రంలో సరిగా చేయనివాళ్లు.. దేశంలో ఎలా చేస్తారు**

**బీసీల లెక్కల్లో భారీ తేడాలున్నాయి: జాజుల**

**ఆత్మాభిమానం దెబ్బతీశారు : చిరంజీవులు**

**హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రిపోర్టులో పేర్కొన్న కులాల గణాంకాల రిపోర్టును తాము తిరస్కరిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం బేగంపేటలోని హరిత ప్లాజాలో బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్‌చారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులాల వారీ జనాభా లెక్కల శాతం రిపోర్టును చింపివేసి నిరసన తెలిపారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం వెల్లడించిన బీసీ గణాంకాల్లో భారీ తేడాలున్నాయని, కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల జనాభాను తక్కువగా చూపారని.. పిడికెడు మంది లేని ఓసీల జనాభాను మాత్రం గతం కంటే 16లక్షలు ఎక్కువగా ఉందని తెలిపారు. బీసీ జనాభాను దాదాపు 40లక్షలు తక్కువగా చూపారని.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జనాభాను చూపించడంలో కూడా తక్కువగా చూపారని ఆరోపించారు. దేశంలో కులగణన చేయాలని లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారని, తెలంగాణలో సరిగా చేయలేనివాళ్లు.. దేశంలో ఎలా చేస్తారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్ కాదని.. రెడ్డి కాంగ్రెస్ అంటూ ఎద్దేవా చేశారు. జెండాలు పక్కన బెట్టి బీసీ నాయకులంతా రాజకీయాలకతీతంగా ఒక్కటై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**అన్ని పార్టీల వల్లే ఈ పొరపాట్లు..**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని తాము డబ్బులు, పదవులు అడుగలేదని, బీసీల లెక్కలు చెప్పమంటే తమ ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారన్నారు. అన్ని పార్టీల వల్లే ఇన్ని పొరపాట్లు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేను వేగిరంగా నిర్వహించిందని, కొన్ని పార్టీలు అభిప్రాయాలే చెప్పలేదన్నారు.

# ఉద్యమకారుల జయంతిని పండుగల జరుపుకోవాలి

**మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**తెలంగాణ విముక్తి కోసం పోరాడిన ధీరులు మారోజు వీరన్న, జయశంకర్ సారు, శ్రీకాంతా చారి:జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి**

**విశ్వకర్మ మనుమయులను విస్మరిస్తే సీఎం రేవంత్ ను గద్దె దింపుతాం:తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ, మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి**

**నగరంలోని కేకే గార్డెన్‌లో 40వ సంవత్సర వార్షికోత్సవ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సంఘం ప్రతినిధులు**




ఎల్బీనగర్, వాయిస్ టుడే: వీర బ్రహ్మేంద్ర స్వామి నుండి మారోజు వీరన్న వరకు నిరుపేదల పక్షాన నిలబడి ప్రజల కు న్యాయం జరగాలని ఆకాంక్షించారని సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడిన దీరులని మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంత్ చారి అని వారి జయంతి లను పండుగల జరుపుకోవాలని మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం గౌరవ అధ్యక్షుడు కుందారం గణేశ చారి అన్నారు. ఎల్బీనగర్ హస్తినాపురం డివిజన్ లోని కేకే గార్డెన్ లో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో 40 వ సంవత్సర వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆచారి, కుందారం గణేశ చారి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ భగవానుడి వారసత్వం పునికి పుచ్చుకున్న మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంతాచారి లు సబ్బండ వర్గాల కోసం కృషి చేశారని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం వారు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి జయంతిలను కూడా పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. రాజ్యాధికారంలో భాగంగా విశ్వకర్మ మనుమయులు ముందుకు సాగాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించాలని ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. విశ్వకర్మ మనుమయ లు తమ హక్కులు తెలుసుకొని హక్కుల పరిష్కారం కోసం ముందుకు సాగాలని వాటి సాధనకు ప్రశ్నించి పోరాడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డిని పలువురు ఎమ్మెల్యేలను తమ సమస్యలపై పలుమార్లు కలిసి సమస్యలు విన్నవించిన స్పందన లేదని అన్నారు. విశ్వకర్మ మనుమయులను విస్మరిస్తే సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు కుందారం గణేశ చారి, ఎర్రవెల్లి బాలా చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములుచారి, రాష్ట్ర కోశాధికారి గ్రంధాల శ్రీనివాసచారి, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు నాగారం భాస్కరాచారి, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మేడోజు శంకరాచారి, సుంకొజు రమేష్ చారి, నరసింహ చారి, బ్రహ్మాచారి, మారోజు వెంకటేశం, పులిమామిడి శ్రీహరి చారి, శ్యామల, వాణి, రేణుక, పరిపూర్ణ చారి, ఆందోజు సత్యం చారి, సాల్వా చారి, బ్రహ్మాచారి, రాజయ్య, కృష్ణమూర్తి చారి, ఉపేందర్ చారి, అరవింద్ చారి, సోమాచారి, లక్ష్మణ చారి, యాదగిరి చారి, నరేందర్ చారి, వెంకటాచారి, మనోహర్ చారి, రాజు చారి, బీమ్ రామ్, శ్రీనివాస్ చారి, ఎం రవి కుమార్ చారి, ఎం బ్రహ్మాచారి, అశోక్ చారి, రమేష్ చారి, వినోద్ కుమార్ చారి, వెంకటాచారి, దయాకర్ చారి తదితరులతో పాటు భారీ సంఖ్యలో విశ్వకర్మ మనుమయ లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో విచ్చేసి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సుంకోజు కృష్ణమాచారి అన్నారు. రానున్న రోజుల్లో ఇదే ప్రభంజనం కొనసాగిస్తామని తెలిపారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తుంది

### :- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బీఆరెస్ ఎమ్మెల్యే లు చేసిన ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణన భారతదేశనికి రోల్ మోడల్ గా ఉంటుందన్నారు.యాభై రోజులు, సుమారు నూట పది మంది అధికారులతో కులగణన చేపట్టి విజయవంతం చేసుకున్నమన్నారు.బీసీ కులగణన పై ప్రత్యేకంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్చల కోసం సమావేశం పెడితే చర్చల్లో పాల్గొనే దమ్ము ధైర్యం లేక సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు.గత పది సంవత్సరాల్లో బీసీలకు మీ నాయకుడు మీ పార్టీ మోసం చేసింది కాబట్టి బిసి నాయకుడైన గంగుల కమలాకర్ కు మీడియా ముందు బీసీల గురించి మాట్లాడే అర్హత నైతిక విలువ లేదన్నారు. గతంలో మీరు చేసిన సమగ్ర కుల సర్వే చేసి ఫాం హౌస్ లో పెట్టారని. భావి ప్రధాని రాహుల్ గాంధీ గత జరిగిన ఎలక్షన్స్ లలో కులగణన చేయలని మ్యానిఫెస్టోలో పెట్టారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడిన తర్వాత గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యాభై రోజులలో కులగణన చేసామన్నారు.ఈ కులగణన వల్ల బీసీలకు పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా మేమెంతో మాకంతా అనే వాట దక్కే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. అసెంబ్లీని మేము మీలాగా ఏకపక్షంగా నిర్వహించాలనుకోలేదన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తితో అందరినీ చర్చలో భాగస్వామ్యం చేయాలన్నదే మా అభిమతం అన్నారు.ఒకళ్లిద్దరితో సభలో మాట్లాడించి సభను వాయిదా వేసుకొని పోయో సంస్కృతి మాది కాదు. ఎజెండాపైన సభలో సమగ్ర చర్చ జరగాలన్నదే మా ఆలోచన, బీసి కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంత్రివర్గంలో సమగ్ర చర్చ జరిగిందని.అందుకే సభను వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.హరీష్ రావు, బిఆర్ఎస్ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎజెండాలోని అంశాలపైన వారు మాట్లేందుకు సభాపతి అవకాశం ఇస్తారు, ఇవ్వాలని మేము కూడా కోరుతామన్నారు.ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ఆపాలన్నారు.అసెంబ్లీ లో చర్చలో పాల్గొనండి బీసీ లకు పెద్దపీట వేయడం కోసం మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.



హైదరాబాద్ అసెంబ్లీలో మంగళవారంరోజు జరుగుతున్న బీసీ కులగణన, ఎస్సి వర్గీకరణ అంశం పై అసెంబ్లీ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## బడ్జెట్లో దివ్యాంగులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

### డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్.

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దివ్యాంగులను పూర్తిగా విస్మరించారని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం నల్లకుంట లోని డెఫ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం లో డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కో కన్వీనర్ భారతి, వెంకటేష్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ఉంటుందని పేర్కొంది. గత కొన్ని సంవత్సరాల నుండి దివ్యాంగులకు 300 రూపాయలు పెన్షన్ ఇస్తున్న దానిలో రూపాయి కూడా పెరగకపోవడంతో వికలాంగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం మరోసారి విస్మరించిందని మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలోని కేంద్ర దివ్యాంగుల శాఖ అధికారిని కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లిన బడ్జెట్లో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధిలేదని విమర్శించారు. బడ్జెట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ తీరు మరోసారి బయట పడిందని త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న,మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం గుర్తించాలి

**– కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**– డిఎంఏసీ మెంబర్ తొలగింపు ఉత్తర్వులను రద్దు చేయాలి...**

**సానుకూలంగా స్పందించిన కమీషనర్**



ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో ఏళ్ళ తరబడి నిరంతరంగా నడుస్తున్న చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం ఎంప్యానల్మెంట్ జాబితాలో చేర్చి గుర్తించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ పద్మనాభరావు,కుంచెం శ్రీనివాస్ తదితరులు మంగళవారం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఎస్.హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాయని, ప్రభుత్వం నుంచి అడ్వర్టయిజ్మెంట్స్,సబ్సిడీలు లేక ఏళ్ళతరబడి నడుస్తున్న అనేక పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. జర్నలిజం వృత్తిని నమ్ముకున్న అనేక మంది సీనియర్ పాత్రికేయులు చిన్న, మధ్య తరహా పత్రికలు నడుపుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం గుర్తింపు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సీనియారిటీ, రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంప్యానెల్మెంట్ జాబితాలో చేర్చకుండా కొన్నేళ్లుగా పెండింగ్ లో పెట్టి ఈ మధ్య కాలంలో వచ్చిన పత్రికలను ఎంప్యానల్ లో పెట్టి ప్రోత్సాహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలా చేయడం ప్రభుత్వానికి తగదని వారన్నారు. అర్హత ఉన్న అన్ని పత్రికలను ప్రభుత్వం గుర్తించాలని వారు కమీషనర్ ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ, అర్హత ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలను త్వరలో ఎంప్యానల్మెంట్ లో చేరుస్తామని చెప్పారు. రెండు మూడు రోజుల్లో రెగ్యులారిటీ ఉన్న దినపత్రికల జాబితాను పరిశీలించి వాటిని ఎంపానల్ లో చేర్చిన తర్వాత రేట్ కార్డు జారీ చేస్తామని తెలిపారు.

### యూసుఫ్ తొలగించడం సరైంది కాదు

రాజన్న-సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ(డీఎంసీఏ) నుంచి తమ సంఘం సభ్యుడైన యూసుఫ్ ను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఐఅండ్ పీఆర్ కమీషనర్ ను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు కమీషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. యూసుఫ్ పై స్థానికులు కొందరు తప్పుడు కేసులు బనాయించారని, నిరాధారమైన ఆరోపణలతో కేసు నమోదు చేసి అతనిని డీఎంసీఏ నుంచి తొగింపజేశారని వారు ఆరోపించారు. అకారణంగా తొలగించిన యూసుఫ్ ను తిరిగి డీఎంసీఏ లోకి తీసుకోవాలని వారు కోరారు. యూసుఫ్ ను తొలగించిన విషయంపై కమీషనర్ హరీష్ సానుకూలంగా స్పందీస్తూ, ఈ సంఘటను సరిచేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు.



## బేగంపేట ప్రకాష్ నగర్‌లో కుటుంబం ఆత్మహత్యాయత్నం..

### కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన భరత్,అనసూయ,భూషణ్

కుమార్తె వివాహం కోసం తన ఇంటిని తాకట్టుపెట్టి ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా రుణం ఇప్పించమని ఓ దళారిని ఆశ్రయించిన కుటుంబం దళారి దినకర్ వారిని మాయమాటలతో నమ్మించి ప్రైవేటు ఫైనాన్సర్ వద్ద రుణం కావాలంటే ముందస్తుగా సంతకాలు చేయాల్సి ఉంటుందని దొంగ చాటుగా దినకర్ అనే వ్యక్తి అతని భార్య రజిని పేరిట ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పేర్కొన్న బాధితులు. ప్రైవేట్ ఫైనాన్స్ రుణం పేరుతో మోసం చేయడంతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన కుటుంబం.. హైదర్ గూడ మహారాష్ట్ర బ్యాంక్ లో బేగంపేట ప్రకాష్ నగర్ లో ఉన్న ఇంటి పేరిట కోటి రూపాయలు లోన్ తీసుకున్న దినకర్ ప్రకాష్ నగర్ లో తమ ఇంటికి రుణం కోసం విషయంలో తమకు మోసం జరిగిందని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ కుటుంబం.

## బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి

### బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి చెరుకుల సుగుణవతి



హైదారాబాద్, ఫిబ్రవరి 04బీ( వాయిస్ టూ డే): బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి చెరుకుల సుగుణవతి డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీ జనాభాను తగ్గించడం సరైంది కాదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల జనాభా రెండు కోట్ల ఇరవై లక్షల వరకు ఉంటుందని గుర్తు చేశారు. విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. 27 నుంచి 56 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష బృందం ను ఢిల్లీకి తీసుకెళ్ళి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. క్రిమిలేయర్ను పూర్తిగా రద్దు చేయాలని. బీసీ గురుకుల పాఠశాలలు, హస్టల్స్‌కు పక్కా భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ట్యాంక్ బండ్ పై ఘనంగా మగ్దూం మొహియుద్దీన్ జయంతి

**బహుముఖ ప్రజ్ఞాశాలి మగ్దూం మొహియుద్దీన్**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈ.టీ.నరసింహ**



సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): మగ్దూం మొహియుద్దీన్ 117 వ జయంతిని. పురస్కరించుకొని మంగళవారం ట్యాంక్ బండ్ పై ఉన్న ఆయన విగ్రహాని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ పాల్గొని మాట్లాడుతూ మగ్దూం మొహియుద్దీన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన స్ఫూర్తితో ఫాసిజాన్ని ఓడిద్దామని, నిరంకుశ నిజాం పాలన గ్రామాలలో అమలు జరుగుతున్న పటేల్, పట్వారి, దేశ్ ముఖ్ భూస్వామ్య దాష్టికాలకు వ్యతిరేకంగా మగ్దూం మొహియుద్దీన్ తను రచనలకు పదును పెట్టాడని తెలిపారు.ప్రజా పోరాటాలకు మద్దతుగా తను రచనలు,నాటకాల ద్వారా మద్దతును కూడగట్టి సాహిత్య రంగంలో అద్భుతమైన కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్, ప్రేమ్ పావని, ఛాయాదేవి, నళిని,నేర్లకంటి శ్రీకాంత్, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్, టూరిజం నాయకులు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్లకు సంబంధించిన అర్జీల స్వీకారణ

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 04( వాయిస్ టుడే ): బోరబండ వార్డ్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని (ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీలను స్వీకరణ) ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్.. వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకి ఇచ్చే హామీలను త్వరలో పూర్తి జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూసూఫ్గుడ సర్కిల్ -19 డిప్యూటీ కమిషనర్- జాకియ సుల్తాన, ఈఈ -19 రాజ్ కుమార్ మరియు జిహెచ్ఎంసి అదికారులు పాల్గోన్నారు.



## వెనకబడిన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీకే నిబద్ధత ఉంది

### ఓబిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ



సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): వెనకబడిన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ సఫలీకృత మైందని ఓ బి సి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ అన్నారు. ఇంట్లెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన విజయవంతం కావడంతో యావత్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తూ దిశ నిర్దేశం గా తెలంగాణ రాష్ట్రం ఉందని కొనియాడారు. బీసీలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి కులగణన చేపట్టి ఆ నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి 42% బీసీ రిజర్వేషన్స్ పెంచుతూ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనేది కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆకాంక్ష అని, ఆయన కృషి వల్లే తెలంగాణ రాష్ట్రంలో 45 రోజుల్లో కుల గణన పూర్తయిందన్నారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో ఇచ్చిన హామి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి కుల గణన చేపట్టారని తెలిపారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కల్పించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తూ ప్రజా ప్రభుత్వంగా నిలిచిందని కొనియాడారు. పదేళ్ల కెసిఆర్ దుష్ట పరిపాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని విమర్శించారు. గత 70 ఏళ్లుగా మేధావులు రాజకీయ నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్న సమగ్ర కులగణన జరగలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెరిపోతుల పరశురామ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడాలి

**కులగణన ఫలితాలపై పునః సమీక్ష జరపాలి**

**ఎమ్మెల్సీ అభ్యర్థులకు సమాజ్ వాది పార్టీ మద్దతు ప్రకటన**

**ఎస్పిపి అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి**

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో విద్య వ్యవస్థ పతనావస్థకు చేరుకుందని, విద్యా వ్యవస్థను కాపాడాలని, విద్య వైద్యం ప్రతి ఒక్కరికి అందాలని సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన సర్వేలో పెరిగిన జనాభాకు అనుగుణంగా సర్వే ఫలితాలు లేవని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జనాభాను తక్కువ చేసి చూపారని, ఆరోపణలు వస్తున్నందున సర్వే ఫలితాలను పునః సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య, అదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నిమ్మతోట వెంకటేశ్వర్లకు సమాజ్ వాది పార్టీ సంపూర్ణ మద్దతు ను ప్రకటిస్తుందని తెలియజేశారు. ఇటీవల అయోధ్యలో దళిత మహిళలపై అత్యాచారం చేసి హత్య చేశారని, ఈ విషయంలో ముఖ్యమంత్రి యోగి దృష్టి సారించి, మమ్మురంగా దర్యాప్తు జరిపి నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాబుగౌడ్, రిజ్వాన్,వాజిద్, శ్రీహరి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం వార్షికోత్సవ కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్‌చెరు : పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండలో గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం మరియు అమ్మవారి బోనాలు దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. గుడి నిర్మాణం కోసం తన తండ్రి కీర్తిశేషులు గూడెం సత్యరెడ్డి జ్ఞాపకార్థం ఐదు గంటల సొంత స్థలం అందజేయడంతో పాటు, 20 లక్షల రూపాయల సొంత నిధులు అందజేసినట్లు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని తెలిపారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు. పాల్గొంటారుద.

## సరస్వతి పూజలో పాల్గొన్న గూడెం మధుసూదన్ రెడ్డి

పటాన్ చెరు : వసంత పంచమి పురస్కరించుకొని. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో కళింగ అసోసియేషన్ ఒరిస్సా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి పూజలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మచెందర్, తదితరులు పాల్గొన్నారు.







# బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్

**బీసీ కులాల లెక్కలను తగ్గించి అవమానించింది**

**కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు**

**ఒక్క రాష్ట్రంలో నే సరిగ్గా కులగనగన నిర్వహించలేని కాంగ్రెస్ దేశమంతా ఎలా నిర్వహిస్తుందో రాహుల్ గాంధీ చెప్పాలి**

**ఈనెల 6న బీసీల భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం**

**ఫిబ్రవరిలో లక్షలాది మందితో హైదరాబాదులో బీసీల బహిరంగ సభ నిర్వహిస్తా**

**బీసీ కుల సంఘాలు అత్యవసర విస్తృతస్థాయి సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఓరడించి చివరికి బీసీలను నమ్మించి నట్టేట ముంచిందని బీసీ కులదలను పేరుతో ఓసి గులగరణ చేసి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకద్రోహం తలపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం రోజు బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేట లో నీ హెూటల్ టూరిజం ప్లాజాలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీల అత్యవసర విశ్వ స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వందకు పైగా బీసీ కుల సంఘాలు, 26 పైగా బీసీ సంఘాల అధ్యక్షులు, బీసీ మేధావులు, విద్యార్థి యువజనలు, మహిళా సంఘాలతో పాటు వందలాది మంది బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలంతా ముక్త కంఠంతో బీసీ కులదండపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమగ్ర రిపోర్టును పూర్తిగా తిరస్కరిస్తున్నామని బీసీ ల పట్ల ప్రభుత్వం వివక్షత చూస్తూ తీవ్ర నిర్లక్ష్య వైఖరిని అవలంబించి బీసీ జనాభాను తగ్గించినందుకు నిరసనగా సమావేశంలో ప్రభుత్వ ఇచ్చిన సమగ్ర కులగనున రిపోర్టును చించేసి చెత్తబుట్ట లో వేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ ఒకలాభరణం కృష్ణ మోహన్రావు, బీసీ మేధావుల పురం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవిలు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాటలకు ఆచరణకు ఎక్కడ పొంతనలేదని కులగలనా నిర్వాహణ పట్ల సమగ్ర రిపోర్ట్ రూపొందించడంలో చిత్తశుద్ధి లేకపోవడం మూలంగానే బీసీల జనాభా 21 లక్షలు తగ్గించి బీసీలను సమాధి చేయడం చాలా అన్యాయం అన్నారు, 51 శాతం ఉన్న బీసీలను 10 సంవత్సరాల తర్వాత కూడా పెంచాల్సింది పోయి 46% తగ్గించి బీసీలను నిట్ట నిలువునా ముంచిం దన్నారు, పైగా బీసీలకు, ముస్లింలకు మధ్యన పేచి పెట్టడానికి ముస్లిం బీసీలు, ముస్లింఏతర బీసీలంటూ సర్వేలో పేర్కొనడం ఎలా చూడాలని ఆయన ప్రశ్నించారు. ముదిరాజ్ బీసీలు, గొల్ల కురుమ బీసీలు, విశ్వకర్మ బీసీలను కూడా ఎందుకు చెప్పలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులాల లెక్కలను ప్రజల ముందు బహిరంగపరచాలని, గ్రామ పంచాయతీల వారీగా, కులాలవారీగా బీహార్ తరహాలో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల కులాల తప్పుడు లెక్కల పై ఈనెల ఆరవ తేదీన హైదరాబాదులో అన్ని బీసీ సంఘాలు, మేధావులు ఉద్యమకారులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని,ఫిబ్రవరి చివరి వారంలో లక్షలాదిమందితో బీసీల సమర శంఖారావం మహాసభ నిర్వహించి, మార్చి మొదటి వారంలో తెలంగాణ మొత్తం పర్యటించడానికి బస్సు యాత్ర చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లుగా తెలంగాణ రాష్ట్రంలో జన్మించడమే పాపం అయిపోయిందని తమిళనాడులో లాగా బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలని ఒకవైపు ప్రభుత్వాన్ని అడుగుతుంటే ఇంకొక వైపు ప్రభుత్వం బీసీ కులాలను పేరుతో కట్టు కథలు చెబుతూ బీసీలను మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కాకుండా ఒక బీసీ బిడ్డగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని, బీసీ కులాల లెక్కలు ఎందుకు తగ్గించారో తెలంగాణ రాష్ట్రంలో రచ్చబండల దగ్గర చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలోని ఒక మండలాన్ని లేదా ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని ప్రభుత్వం లోని మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని వచ్చినా గ్రామంలో 60 శాతానికి పైగా బీసీలు ఉన్నారనే విషయాన్ని తాము నిరూపిస్తామని నిరూపించకపోతే రాజకీయంగా వైద్యున్ని అవుతానని ఆయన సవాల్ విసిరారు కాంగ్రెస్ బీసీ వ్యతిరేక చర్యల తో బీసీల ద్రోహులుగా మిగిలిపోయారని అన్నారు. బీసీ సంఘాలు చేసే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు.

బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వి కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే సుప్రీంకోర్టులో నిలువదని, ప్రాథమిక దశలోనే దీనిని కొట్టివేస్తారని, ఇంత అధ్వానంగా ఉన్న సర్వేను ఏ ప్రభుత్వాలు ఏ కోర్టులు అంగీకరించబోవని ఆయన తెలిపారు. మొత్తం జనాభా 46% బీసీలు ఉంటే 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. 46% లో రాజకీయ సామాజిక వెనకబాటుతనం బీసీలలో కేవలం నాలుగు శాతం ఉన్నదని కోర్టు లు ప్రశ్నిస్తే మొఖం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఇది శాస్త్రీయమైన అబద్ధమైన తప్పుల తడక సర్వే ను బీసీలు విశ్వసించాలని బీహార్ తరహాలో న్యాయపరమైన చట్టపరమైన చిక్కులు లేనటువంటి సర్వేను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ మేధావుల ఫోరం చైర్మన్ టి చిరంజీవులు మాట్లాడుతూ సమగ్ర కులగననే కాదు 2011 జనాభా లెక్కల ఆధారంగా గాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల తీసిన ఓటర్ గనన కానీ మరి ఏ ఇతర లెక్కలు చూసిన ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు 100% తప్పుల తడకగా తీశారని కనీసం అబద్ధాలు సరిగా చెప్పలేని స్థితిలో ప్రభుత్వ ఉండడం దురదృష్టకరమన్నారు. ఒక రాష్ట్రంలో కూడా సరిగ్గా సర్వే చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం రేపు భవిష్యత్తులో దేశంలో అధికారంలోకి వస్తే ఏ విధంగా 142 కోట్ల మందిని లెక్కించ గలరని ప్రశ్నించారు. ప్రభుత్వ కులగనన లెక్కలలో పారదర్శకత లేదని ఇది సమగ్రమైన సర్వే కాదని ఆయన వెల్లడించారు.

మాజీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరు శ్రీనివాస్ జూలూరి గౌరి శంకర్‌లు మాట్లాడుతూ బీసీలు నిరాశ పడకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంతో క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై బీసీలు యుద్ధం ప్రకటించి బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్కు గుణపాఠం చెప్పడానికి పార్టీలకు జెండాల కచ్చితంగా బీసీ సమాజం ఒక్కటై గర్జించాలని వారు పిలుపునిచ్చారు బీసీ ఉద్యమానికి కళాలుగా గళాలుగా తమ వంతు పాత్ర పోషిస్తామని బీసీ ఉద్యమాన్ని ఇక ఏ శక్తి ఆపలేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ ప్రొఫెసర్ నరేందర్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకల శ్యాం కురుమ, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గయ్య, వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు శంకర్ రజక, ఐలి వెంకన్న వెలికట్ట, విజయకుమార్, గౌడుగు మహేష్ యాదవ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, కవుల జగన్నాథం బూరమల్సూర్, తారకేశ్వరి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరంబండ గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

### ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట సుధా శ్రీనివాస్ గౌడ్.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు నాగరాజు, మరియు సభ్యులు గ్రామ ప్రజలకు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

### తక్షణమే స్పందించి ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్

చర్లపల్లి పారిశ్రామికవాడలో సర్వోదయ %ఖిశ్రీజవత్% రసాయన పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా ఎగసిపడిన మంటలు చుట్టుపక్కల పరిశ్రమలకు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి మంటలు అంటుకోవడంతో రసాయనాల ఘాటుతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. విషయం తెలుసుకున్న రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ తక్షణమే స్పందించి అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. ప్రమాద స్థలంలో స్వయంగా సిబ్బందికి సూచనలు ఇస్తూ ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ దుర్ఘటనలో ఎక్కువ నష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు ఇతర సాంకేతిక పరమైన ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం అధికారులకు స్థానికులకు తగిన జాగ్రత్తలు ఇచ్చారు.



## అమ్మవారి 25వ వార్షిక మహోత్సవంలో చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి04(వాయిస్ టుడే) శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి 25వ వార్షిక మహోత్సవాలు జగన్ గురూజీ ఆధ్వర్యంలో జరుగుచున్నవి. ఈ ఉత్సవాలకు జగన్ గురువు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేశాలు ఆధ్వర్యంలో తెలంగాణ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. వారితోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి. సంజీవరావు, మేకల మైకల్, భీమ్ రావు, రేష్మ, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కె. బాబు, రాజుముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోల్నాక శాంతినగర్ లో కులకర్ణి సిద్ధన్న (70) భార్య ఇద్దరు కుమారులు తో కలిసి నివాసం ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం విద్యానగర్ లోని మనోహర అపార్ట్మెంట్లో అజంతా కోపరేటివ్ సొసైటీ సిద్ధన్న పనిచేస్తున్నాడు. సాయంత్రం బయటకు వెళ్లగా ప్యాసింజర్ ఆటో స్పీడ్ గా వచ్చి సిద్ధన్నను ఢీ కొట్టి వెళ్లిపోయింది. దీనితో సిద్ధన్నకు తలకు బలమైన గాయాలు కాగా మొదటగా దుర్గాభాయి దేశముఖ హాస్పిటల్ కి తరలించగా అక్కడి నుండి గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో సిద్ధన్న చికిత్స పొందుతూ మరణించాడని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నల్లకుంట పోలీసులు తెలిపారు.

# ప్రజా ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యమైన ప్రజారాజక బడ్జెట్

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్‌పల్లిఎ ఫిబ్రవరి04(వాయిస్ టుడే) కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పేద, మధ్యతరగతి అన్ని వర్గాల ప్రజలకు అన్ని ప్రాంతాల ప్రజలకు ఎంతో ఆమోదయోగ్యంగా కేటాయించడాన్ని హర్షిస్తూ మంగళవారం మోతీ నగర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందంటే అది పూర్తిగా ప్రజలకు ఉపయోగపడే పనులని ప్రజలంతా గమనించాలన్నారు, ప్రజా ప్రయోజనాల కోసం మాత్రం ఆలోచించే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఈ మేరకు కళ్ళు మూసుకుపోయి కబోదిలా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నచ్చకపోవడం శోచనీయమని, కేవలం మన తెలంగాణ రాష్ట్రానికి పన్ను వికేంద్రీకరణ వాటా రూ.27 వేల కోట్ల నుండి 30 వేల కోట్లకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రానికి రూ.1.5 లక్షల కోట్ల వడ్డీ లేని రుణం అందిస్తుందని కేంద్రం అన్నారు, హైదరాబాద్ మహానగర లను పదివేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కేంద్రం ఇవ్వబోతుందన్నారు, సింగరేణి పెట్టుబడులకు రూ.1650 కోట్ల రూపాయలకూ అనుమతులు ఇచ్చిందన్నారు, ఎన్పీఎస్ వాత్సల్య పథకంలో భాగంగా రూ.50వేల పన్ను మినహాయింపు ఇచ్చింది అన్నారు, రిటైర్ వయసుకు వచ్చిన పెద్దవారికి 60 ఏళ్లు పైబడిన వారికి ఫిక్స్ డిపాజిట్ల మీద టీడీఎస్ పరిమితిని 50 వేల నుండి లక్షకు రెట్టింపు చేసిందన్నారు, ఎంఎస్ఎంఈ కింద ఐదు సంవత్సరాలలో రూ.1.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిందన్న రు, సుమారు పది లక్షల కుటుంబాలకు సహాయం చేసిందన్నారు, రూ.10 కోట్ల నిధుల నిధి పేరుతో 27 రంగాలలోని స్టార్టప్లకు మద్దతిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. హీల్ ఇన్ ఇండియ చొరవతో హైదరాబాద్ను ప్రపంచ వైద్య పర్యాటక కేంద్రంగా మారుస్తుందన్న విషయాన్ని తెలియపరిచారు, రూరల్ జిల్లాలలో ఆసుపత్రులలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే దేశం మొత్తం మీద పదివేల మెడికల్ సీట్లను పెంచబోతుందని దాంట్లో తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక సీట్లు కేటాయించే అవకాశం ఉందన్నారు, స్ట్రీట్ వెండర్ మరియు గిగ్ కార్మికులకు 30 వేల క్రెడిట్ కార్డులను అందిస్తుందని, ప్రధానమంత్రి స్వ నిధి పేరుతో 7.5 లక్షల మందికి సహాయం ప్రయోజనం కలిగిందని, తెలంగాణలో 10 లక్షల ఎకరాల పప్పు ధాన్యాల సాగుకు మద్దతు ఇచ్చే పప్పు ధాన్యాల మిషన్ ప్రకటించబడిందని, రాష్ట్రంలో అధిక దిగుబడి నిచ్చే విత్తనాలపై కొత్త జాతీయ మిషన్ నుండి కూడా ప్రయోజనం చేకూర బోతుందన్నారు, నిజామాబాద్ విత్తనం ప్రాసెసింగ్ కేంద్రం కు దేశంలోనే పెద్దపీట వేయబోతుందని, అలాగే నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ చొరవతో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ రోబోటిక్ సైన్స్ ను కూడా నేర్పించే విధంగా చర్యలు తీసుకుంటుంటే ఈ కుహ నా కమ్యూనిస్టులు, పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడిన కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను రాష్ట్రప్రభుయోజనాలను ఓర్వకుండా కేంద్ర ప్రభుత్వంపై మోడీపై బురదజల్లే ప్రమోయం దిక్కుమాలిన చర్యగా దేశ ప్రజలంతా చిత్రీకరిస్తున్నప్పటికీ ఈ పార్టీలో అర్థం చేసుకునే సోయలేని స్థితిలో పడి ఉన్నాయని దుయ్యబట్టారు, బిజెపి పార్టీని బదనాన్న%శీ% చేస్తున్న కాంగ్రెస్ కమ్యూనిస్ట్ పార్టీలను ఈ దేశం నుండి ప్రారదోలాలని అప్పుడే ఈ దేశానికి మంచి జరుగుతుందని, కాంగ్రెస్ మరే ఇతర పార్టీలైనా మోడీ పైన కేంద్ర ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, సద్గుణ రెడ్డి, ఐలయ్య, భాస్కర్, సతీష్ చారి, శ్రీనివాస్ చారి, రవి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, శోభారాజన్, బసవరాజ్, హేమలత, అబ్బాస్, నరసింహులు, శ్రీకాంత్, వాసవి, లింగ, వెంకట్, ప్రసాద్, ఎలేందర్ రెడ్డి, మరియు బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

## మహిళ ఎస్ఐ శ్వేత, బ్యాంక్ ఎంప్లాయ్ నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి



గొల్లపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4.: జగిత్యాల్ జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామ శివారు లో బైక్ ను తప్పించబోయి చెట్టును ఢీ కొట్టిన ఎస్సై శ్వేత కారు. స్పాట్‌లోనే ఎస్సై శ్వేత,నరేష్ మృతి చెందినట్లు నిర్ధారణ. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జగిత్యాల్ ఆస్పత్రికి తరలింపు. ప్రస్తుతం జగిత్యాల డీసీఆర్బీ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్వేత. మృతుడు జగిత్యాల జిల్లా మల్యాల నరేష్ (26) మండలం కొండగట్టుకు చెందినవాడు.ప్రస్తుతం మంచిర్యాల జిల్లా లక్సెటిపేట్ పట్టణంలోనీ డిబిఎస్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.

## రాజకీయ పార్టీలు సహకరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 4 : భద్రాచలం సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే!

### : ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.




భద్రాచలం, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే)

దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను,కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర్ఖత్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోనీ బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమైనాయి.

ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత, భాషాధిపత్యాలను పునరుద్దించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు.

దేశంలో 30 కోట్ల మంది చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థి ,యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దేశంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతుల్లో సమానత్వాన్ని తీసుకురాకుండా దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడం మోడీ, అమిత్ షా ల తరం కాదని తెలిపారు. ప్రభుత్వాలకు ప్రజల అభివృద్ధి పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న అందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దోపిడి, పీడన, కుల, మత,అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు "మతోన్మాద ఫాసిజం-విద్యారంగంపై దాని ప్రభావం"అనే క్లాసు ను విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు. "భారత జాతీయోద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే క్లాసును పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధించారు.జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి,హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృధ్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయంలో ధ్వజస్తంభాన్ని ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి

### దేవాలయాల శిఖరాలకు రూ.10 లక్షల ం విరాళాన్ని ప్రకటించిన రాజ్ కుమార్ రెడ్డి

### రాజ్ కుమార్ రెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వాహకులు

నారాయణపేట, వాయిస్ టుడే: నారాయణపేట జిల్లా నారాయణపేట మున్సిపల్ పరిధిలోని బహార్ పేటలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులకు ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హనుమాన్ దేవాలయం, చౌడేశ్వరి మాత ఆలయాల్లో రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన హనుమాన్, చౌడేశ్వరి మాత దేవాలయాల్లో భక్తులు కోరిన కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు. దేవాలయాల్లో రెండు శిఖరాల నిర్మాణానికి రూ.10లక్షలు ఖర్చు అవుతుందని, ఆ ఖర్చులను భీష్మరాజ్ ఫౌండేషన్ భరిస్తుందని భరోసా కల్పించారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామినిచ్చారు. అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేయగా, రాజ్ కుమార్ రెడ్డి భక్తులకు అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నర్సమ్మ రాము, వరలక్ష్మి కార్తీక్, వెంకటప్ప, దేవాలయ నిర్వాహకులు శంభు ప్రభాకర్, ఆకుల బాలప్ప, నర్సింహులు, దత్తు, గొల్ల గోపాల్, కృష్ణ, భీమప్ప, మాణిక్యప్ప, నర్సింహ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, మారుతి యువ ఫ్రెండ్స్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

### -యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి నోడల్ ఆఫీసర్లకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నియమించిన నోడల్ అధికారులు తమ విధులు నియమ నిబంధనలను పాటిస్తూ రోజువారి రిపోర్టులు సమయంలో పంపాలని, జిల్లాలో మొత్తం 985 ఓటర్లు ఉన్నందున వారు సకాలంలో వచి ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ ను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని,17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా 17 మండలాలకు బ్యాలెట్ బాక్సులు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కేంద్రాలకు పంపే ముందల పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత నోడల్ అధికారులు, సూపరింటెండెంట్ లు రామారావు, శాంతి లాల్, డిటి సురేష్, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి

### మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి4: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలోనీ గతనెల 20న ఆత్మహత్య చేసుకున్న రైతు పిట్టల లింగన్న కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రైతు కమిటీ సభ్యులతో కలిసి పరామర్శించి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,రసమయి బాలకిషన్,మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఏల్లాల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కుఫైడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి4: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోనీ మంగళవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పాలాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా పేద మధ్య తరగతి సామాన్య ప్రజలకు 12 లక్షల వరకు వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి 3లక్షల నుండి 5 లక్షలకు పెంపు ఇలా పేద మధ్య తరగతి ప్రజలు సంతోషపడేలా ప్రవేశపెట్టినందుకు మెటుపల్లి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నరేంద్ర మోడీ కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ రమేష్,అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్,బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి,చెట్లపెల్లి మీనా,వెంకట్ రెడ్డి,సుంకేటి,విజయ్,మద్దెల లావణ్య పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 5 ఫిబ్రవరి 2025



## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 4 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

### జీతాలు ఇవ్వకుంటే సమ్మెకు సిద్దం: బండారి శేఖర్

కరీంనగర్, జనవరి 04 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా ప్రదాఆసుపత్రిలో కాంట్రాక్టు డి.ఎం.ఈ నాగేందర్ కుమార్ హైదరాబాద్ లో పెండింగ్ జీతలపై పిర్యాదు డి.ఎం.ఈ వారం రోజుల్లో పరిస్కారం చేస్తాము. కార్మికులను సమ్మె వరకు పోనివ్వము అని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో డి.ఎం.ఈకి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బిల్లులు, షానిటేషన్, పేసెంట్ కార్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని దరఖాస్తు చేశారు. అనంతరం టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్య అధికారులు, కాంట్రక్టర్ నిరక్ష్యం వల్లనే కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదనీ విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావాల్సిన బిల్లు కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లులు రావడం వల్ల కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్తున్నారు.కానీ గత 6నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని అన్నారు. సంక్రాంతి పండగకు కూడా కార్మికులు పస్తులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజులగా ప్రభుత్వ వైద్యాధికారులతో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ 542 పడకల గదులకు బిల్లు రావాలి. కానీ 332 పడకలకు మాత్రమే బిల్లు వచ్చింది అని సూపరింటెండెంట్, ఏజిల్ సంస్థ యజమాన్యం చెబుతుంది. 542 పడకల గదులకు బిల్లు వస్తేనే జీతాలు చెల్లిస్తామని ఏజిల్ సంస్థ యాజమాన్యం చెప్తున్నారు. దీని విషయంలో గత ఐదు నెలల క్రితం కార్మికులందరు పెద్ద ఎత్తున సమ్మె కూడా చేయడం జరిగింది. సమ్మె సందర్భంగా డీఎంఈ వాణి, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో జరిగిన చర్చలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చినట్లుగా చెప్పడం జరిగింది.కానీ ఇప్పటి వరకు ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి క్లియరెన్స్ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుల జీతాలు ప్రతిసారి పెండింగ్ లో ఉంటున్నాయి.ప్రభుత్వ వైద్య అధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి నెల 5 తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్.రాజు,ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు.

## అడవులు లేనిది అభివృద్ధి లేదు..

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి -04 (వాయిస్ టుడే): అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.

కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

**దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్. వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు.**

**బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం.**

**12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త.**

**50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.**

**బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్, జనవరి 04 (వాయిస్ టుడే):కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని,అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు.ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచి మినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం,పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని,అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్, కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాది మంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి, జవాజి రమేష్, దుర్గం జగన్ గౌడ్, కోమటిరెడ్డి ఆంజనికుమార్, సోమినేనికర్ణాకర్ , బైరెడ్డివంశీ, ఇల్లందుల ఆనంద్, రంజిత్ గౌడ్, అనిల్, మల్లేశం యువమోర్చా అధ్యక్షులు ప్రశాంత్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం , ఫిబ్రవరి -4 ( వాయిస్ టుడే): ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు.

రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి -04 ( వాయిస్ టుడే): జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.

నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు.ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు.

ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందారాజ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 04: చరిత్రకు నిలయమైన గోవిందాద్రి కొండపై సమీతుండైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం యందు రథసప్తమి వేడుకలు ఎంతో వైభవపీతంగా కనుల పండగ గా ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించరు. ప్రథమంగా ఈ సంవత్సరం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోవిందరాజుల గుట్ట మెట్ల ప్రవేశ ప్రాంగణం నందు సామూహిక అష్టలక్ష్మి పూజా కార్యక్రమంలో దాదాపు 200 జంటలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఆలయ ప్రధాన అర్చకులు వర యోగుల శ్రీనివాస స్వామి మరియు వరయోగుల అరుణ్ స్వామి, వరయోగుల మురళీకృష్ణ. వర యోగుల లక్ష్మణస్వామి. వరయోగుల ప్రసాద్ మొదలైన అర్చక స్వాములు రథసప్తమి వేడుకల్లో భాగంగా పూజా కార్యక్రమాలకు విచ్చేసిన 200 మంది జంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థశఠగోప ప్రసాదాలను వారికీ అందించడం జరిగినది.

ముఖ్యంగా అష్టలక్ష్మి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఎంతో పవిత్రమైనటువంటి మంగళహారతి సెట్టును మరియు పూజా సామాగ్రిని భక్తులకు ఉచితంగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మరిపెల్లి సంజీవరావు మరియు అడ్వకేట్ చకిలం ఉపేందర్,రుద్రోజు విద్యాసాగర్, దుబాసి అశోక్, గొంతి మోహన్ రెడ్డి, చెన్నూరి నటరాజ్, లతోపాటు భక్తులు హెడ్ కానిస్టేబుల్ సుంకరనేని చంద్రశేఖర్ పటేల్, సూర్యనారాయణ, లతోపాటు నాగవెల్లి సతీష్, మొగిలిచర్ల పుష్పలత, వీరితోపాటు పెద్ద ఎత్తున మహిళా భక్తులు విచ్చేసి అష్టలక్ష్మి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ శతగోప ప్రసాదములు స్వీకరించి ఉచితంగా అందించిన మంగళ హారతుల స్వీకరించి ఆలయ అర్చకులకు అభినందనలు తెలియచేస్తూ రానున్న రోజుల్లో గోవిందరాజస్వామి దేవాలయం నందు ఇంకా ఎన్నో మంచి మంచి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ ఆలయ అర్చకులను అభినందించడం జరిగినది. అనంతరం శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారికి మరియు అష్టలక్ష్మి పూజలో పాల్గొన్న భక్తులందరికీ మంగళాశాసనము, తీర్థ శతగోప ప్రసాదములు అందించి ఆశీర్వదించరు

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్




కరీంనగర్, జనవరి 04 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ 18వ జిల్లా మహాసభలు రెండవ రోజు ముకుందలాల్ మిశ్రా భవన్ లోజెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు సిద్ధం కావాలి అని ఆయన పిలుపునిచ్చారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని వారు అన్నారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయడం లేదు మరియు మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయడం లేదు, మెనును అమలు చేయడం లేదు. గురుకులాల సమస్యలను పరిష్కరించడం లేదు, యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం లేదు, యూనివర్సిటీ లలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకుండా విద్యార్థులపై అదనపు భారం మోపోతుంది,ఇటు కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడం లేదు.ఇందుకేనా మనం కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించింది. విద్యార్థులు వారి సమస్యలపై ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతుంది, కనీసం విద్యాశాఖకు మంత్రి లేని పరిస్థితి నెలకొంది .కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థుల బాధలపై లేని పరిస్థితి ఉంది. గురుకులాల్లో పుడ్ పాయిజన్ లు అవుతున్నాయి వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి అభివృద్ధి కోసం పాటుపడాలని వారు ఆకాంక్షించారు,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అభిలాష్ , రోహిత్ ,పూజ,సహాయ కార్యదర్శులు వినయ్ బోగేశ్, శ్రీజ,వివిధ మండలాల డెలిగేట్స్ పాల్గొన్నారు.




## కుల జన గణన చారిత్రాత్మక విజయం

### సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు: పులి ఆంజనేయులు గౌడ్

కరీంనగర్, జనవరి 04 (వాయిస్ టుడే): ఎన్నికల హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా బీసీ కుల జన గణన చేపట్టి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చారిత్రక విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మరియు నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో బీసీ కులగన చేపడతామని ఇచ్చిన మాట కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రంగానికి, ప్రభుత్వానికి బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నివేదికను ప్రవేశపెడుతున్న సందర్భంగా కొంతమంది ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవడంలేదని, సమగ్ర కుటుంబ సర్వేలో 96% ప్రజలు తమ వివరాలను వెల్లడించడమే ఇందుకు నిదర్శనమని, ఇప్పటికైనా బిజెపి, బీఆర్ఎస్ నేతలు సమగ్ర కుటుంబ సర్వే,కుల గణనపై తమ వైఖరిని మార్చుకొని ప్రభుత్వానికి సహకరించి సలహాలు సూచనలు అందజేయాలి తప్ప ప్రభుత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఆవేశానికి బలి కాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, రహమత్ హుస్సేన్, ముత్యం శంకర్, పురం రాజేశం, బొబ్బిలి విక్టర్,ఎస్ ఏ మోసిన్,లింగంపల్లి బాబు హైమద్ అలీ, పంజాల స్వామి గౌడ్, రోళ్ల సతీష్, వంగలవిద్యాసాగర్, నాగుల సతీష్,సిరిపురంనాగప్రసాద్ మెతుకు కాంతయ్య, రామిడి రాజిరెడ్డి, నెల్లి నరేష్ రామిడి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, అజయ్ స్వప్న శ్రీ, కుంభాల రాజకుమార్ అనరాసు కుమార్, తోట ఆంజనేయులు కలీం ముల్కల యోన పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచండి

### అధికారులకు కలెక్టర్. అరుణ శ్రీ ఆదేశం



పెద్దపల్లి జిల్లా: జనవరి. 4 (వాయిసు టుడే) గోదావరిఖని: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును , అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సంధర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటో లు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు , ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాధ్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో లో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %డ% బి శాఖ సహకార%శీ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్ , ఇ. ఇ. రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్ , కుమార స్వామి తదితరులు ఉన్నారు.



## జనసేన సైనికుని కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు వి. రామారావు

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి:03: కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మా నాగేష్ అనే జన సైనికుడు శుక్రవారం రోజు సాయంత్రం 7:30 కు చింతలపేట గ్రామంలో జరిగిన యాక్సిడెంట్లో తన ప్రాణాలను కోల్పోవడం జరిగింది. చిన్న వయసు నాగేష్ తమ కుటుంబాన్ని జనసేన మిత్రులను వదిలి వెళ్లడం తమకు ఎంతో బాధాకరమని నాయకుడు రామారావు అన్నారు. అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పాడు. అదేవిధంగా జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కారణంగా 5,00,000 /- ఇన్సూరెన్స్ కు అప్లై చేయడం జరిగింది. ఆ చెక్కు రాగానే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు రాధారం ప్రభాకర్ ఆరే నరేందర్ మాసం విజయ్ పేట అభినవ్ శశి ప్రశాంత్ మధుకర్ సాయి కుమార్ రమేష్ అరుణ్ శ్రీకాంత్ వినోద్ లక్ష్మణ్ అబ్బూరి ఆనంద్ గౌడ్ రమేష్ జనసైనికులు పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యం వల్ల 20 నెలల చిన్నారి మృతి

### వైద్యుడి నిర్లక్ష్యమే అంటున్న తల్లిదండ్రులు

### చనిపోయాక తీసుకొచ్చారు అంటున్న వైద్యుడు



జమ్మికుంట ఫిబ్రవరి 4 (వాయుస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పిల్లల ఆసుపత్రిలో సోమవారం రాత్రి 10 నెలల చిన్నారి మృతి చెందింది. వివరాల్లో వెళితే

మొగులపల్లి మండలం పోతుగల్లు గ్రామానికి చెందిన అయితు సతీష్ పోతుగల్ తను అంటున్న ఊర్లోనే కిరాణం షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. తన కుమార్తె అయిన శనివారం రోజున 20 నెలల పాప జ్వరం వచ్చిందని జమ్మికుంట పట్టణంలోని సహచర పిల్లల ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగింది. శనివారం రోజు వరకు హాస్పటల్లో వైద్య పరీక్ష నిర్వహించి తగు చికిత్స చేసి సిరప్ ఇచ్చినాక ఇంటికి పంపియడం జరిగింది. సోమవారం రోజున సాయంత్రం సిరప్ తాగిన నుండి మత్తులో ఉండడం చూసి తండ్రి సాయంత్రం 8 గంటలకు జమ్మికుంట పట్టణంలోని సహచర హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది. హాస్పిటల్ తీసుకొచ్చిన సందర్భంలో ఆ పాపని వైద్యుడు తిరుపతయ్య వైద్యం అందించడానికి సిద్ధపడిన వైద్యుడు పాప ఇక్కడికి రాకముందే మార్గమధ్యలో లేక ఇంటి వద్దను చనిపోవడం జరిగిందని, ఆస్పత్రికి తీసుకువచ్చిన పాపకు సిపిఆర్ చేసి ప్రయత్నించిన లాభం లేకపోవడంతో పాప చనిపోయిందని వైద్యుడు నిర్ధారించాడు. కాగా తల్లిదండ్రులు మాత్రం వైద్యులు ఇచ్చినటువంటి సిరుపుల వల్లే మా పాప చనిపోయిందని పాపను పట్టుకొని ఏడుస్తూ మా 20 నెలల పాప ఇప్పటివరకు మామూలు జ్వరం తప్ప ఎంతో చురుకుగా బలంగా ఉండేదని డాక్టర్ రాసినటువంటి సిరపులు పోసినప్పటినుండి మత్తుగా ఉండి , నిరసించి పోతున్నట్టుగా గమనించి ఆమెను లేపే ప్రయత్నం చేయగా లేవకపోవడంతో ఆస్పత్రికి తీసుకురావడం జరిగిందనీ మా పాప మరణానికి కారణం వైద్యుడు తిరుపతయ్యేనని పాప తల్లిదండ్రులు అన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది ఆస్పత్రికి రాగా పాప మరణించిన సంగతిని అడిగి తెలుసుకున్న పట్టణ సీఐ రవి వివరణ కోరగా మా పాప మరణానికి కారణమైన ఈ ఆసుపత్రికి ఎవరు కూడా రావద్దని తెలియజెప్పడానికి తప్ప ఆసుపత్రి నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించడం లేదని సీఐ కి తెలిపారు. వివరాలు తెలుసుకున్న పట్టణ సీఐ పాప తల్లిదండ్రులను పాప మృతదేహాన్ని అక్కడినుండి పంపించడం జరిగింది.

## "కుల గణన" పై తీర్మానం అసెంబ్లీ ఆమోదంతో బీసీలకు మోదం

### నెరవేరిన ఏళ్లనాటి బీసీల కల.. ఇక అభ్యున్నతిలో బీసీలు

### కుల గణన దేశానికే ఆదర్శం: ఎంఎల్ఏ కవ్వంపల్లి



మానకొండూర్, జనవరి 14 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై శాసనసభ ఆమోదించి తీర్మానం చేయడంపై మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు ఇది చారిత్రక దినంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలపడం, కేంద్రానికి పంపాలని చేసిన తీర్మానంతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ కల నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. ఇంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించినట్టయిందని ఆయన పేర్కొన్నారు. బీసీ జనాభాకు సంబంధించిన లెక్కలు లేవనే సాకుతో గత ప్రభుత్వాలు ఇంతకాలం బీసీలపై లెక్కలేని తనాన్ని చూపిస్తూ అన్యాయానికి గురి చేస్తూ వచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.ఇంతకాలం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిన న్యాయం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కుల గణనను అసెంబ్లీ ఆమోదం తెలపడంతో ఇక చట్టరూపం దాలుస్తుందని, అదే జరిగితే బీసీలు పూర్తి స్థాయిలో న్యాయం జరిగినట్టవుతుందని ఆయన పేర్కొన్నారు. కుల గణన ప్రకారమే బీసీలకు సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, అంతే కాకుండా బీసీ జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు దక్కుతాయని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీ ఆమోదించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలుపుకున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి దళితుల అభ్యున్నతి కట్టుబడి పని చేస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ దళితులకు ఇచ్చిన మాట నిలుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణ మాదిగలకు, మాదిగ ఉప కులాలకు మరింత మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పత్తా లేని బీఆర్ఎస్ సమగ్ర కుటుంబ సర్వే 2014లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టని సమగ్ర కుటుంబ సర్వే నివేదిక పత్తా లేకుండా పోగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన పేరిట నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికకు అసెంబ్లీ ఆమోదంతో చట్టబద్ధత కానున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ తెలిపారు. చట్టబద్ధం కాలేని ఆ సర్వేను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు చేసిందో తెలియని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు.



## స్వీయ జాగ్రత్తలతో క్యాన్సర్ దూరం

వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 4: స్వీయ జాగ్రత్తలతో క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.... మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయని పరిస్థితులు క్యాన్సర్ కు కారణమవుతున్నాయని తెలిపారు. తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే నయం చేయడం సులువేనని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణలో స్క్రీనింగ్ అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని, నివారణకు అవకాశం ఉన్న క్యాన్సర్లు అయిన రొమ్ము క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్‌లను ప్రారంభదశలోనే గుర్తించడం ద్వారా చాలా వరకూ నివారించవచ్చని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, శారీరక వ్యాయామం జీవితంలో భాగంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్వలిత, వైద్యులు మీరాజ్, ప్రియాంక, మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఇన్‌స్పెక్టర్

కాజీపేట, వాయిస్ టుడే: పోలీసులు అంటే కఠినమైన మనసు ఉన్నవారు కాదు గొప్ప మానవత్వం ఉన్న మనుషులే అని నిరూపించారు హనుమకొండ జిల్లా మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్. తమిళనాడుకు చెందిన షర్మిల దేవి మంగళవారం అస్వస్థతతో మడికొండ బురుజు వద్ద పడిపోయి ఉండగా విధినిర్వహణలో అటువైపు వెళ్లిన ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆమె దగ్గరకు వెళ్లి చూసి చలించిపోయి ఆమెను పలకరించి వివరాలను తెలుసుకొని వెంటనే అనాధాశ్రమం వారితో మాట్లాడి వైద్యం చేయించి అనాధాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ను పలకరించగా తల్లి ఎవరికైనా తల్లే అని.. అలాంటి మాతృమూర్తికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ను మడికొండ వాసులు అభినందించారు.



## మాజీ ఎమ్మెల్యే అరూరికి పలువురి పరామర్శ

### అంతిమయాత్రలో పాల్గొన్న మందకృష్ణ, మాజీమంత్రులు

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాతృమూర్తి సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం రమేష్ స్వస్థలం జఫర్గడ్ మండలం ఉప్పుగల్లు లో అంతిమసంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ ను ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీమంత్రు లు ఎర్రబెల్లి దయాకర్ రావు, డాక్టర్ గుండె విజయరామారావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ లు అంతిమయాత్రలో పాల్గొన్నారు. అరూరి రమేష్ ను మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గంట రవికుమార్, రావు పద్మ తదితరులు పరామర్శించారు.



## కామారెడ్డి జనరల్ హాస్పిటల్ నందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

### హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఫరీదా

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: ఈ రోజు అనగా ఫిబ్రవరి 4వ తేదినా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కామారెడ్డి నందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందరూ ముందుగానే క్యాన్సర్ సంబంధిత లక్షణాలను గుర్తించడం , పరీక్షలు చేయించడం, ఆహార పదార్థాలు మరియు రోజు వ్యాయామం చేయడం , క్యాన్సర్ కారకాలైన పొగాకుకి దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. క్యాన్సర్ వచ్చిన తర్వాత కూడా సత్వరంగా చికిత్స తీసుకోవడం వల్ల క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కామారెడ్డి జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఫరీదా మేడం, కామారెడ్డి %ణవీనూ% డాక్టర్ చంద్రశేఖర్ సార్ , డిస్ట్రిక్ట్ %చీజణ% ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష ,పాలేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గణశ్యామ్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ మరియ హాస్పటల్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మన అగ్రిటెక్‌లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ

### ముఖ్య అతిధులుగా హాజరైన మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల, ఇతర ప్రముఖులు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 04: సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందిపుచ్చుకుని నేటి ఈ మానవ లోకం ఎంతో ముందడుగు వేస్తుంది అనుకున్నదే తడవుగా నిమిషాల్లో అనుకున్న పనిని పూర్తి చేసే విధంగా ఆధునికరన చెందిందంటే అతిశయోక్తి కాదు నేడు వ్యవసాయ రంగంలో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్కో అడుగు ముందుకు వేస్తున్న తరుణంలో వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చే ఆమోదించబడిన ప్రముఖ సంస్థ దక్ష కంపెనీ వారిచే వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో మన అగ్రిటెక్ అధినేత పాషి కంటి రమేష్ నేతృత్వంలో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభోత్సవ కార్యక్రమన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,మార్కెట్ మాజీ డైరెక్టర్ పీన్నింటి వెంకట్ రావు,నూతనకల్ పిఏసిఎస్ చెర్మెన్ జయసుధ ఇతర ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన డ్రోన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దక్ష కంపెనీ ప్రతినిధులు రైతులకు డ్రోన్ ప్రదర్శన నిర్వహించి పూర్తి అవగాహన నిర్వహించారు.

ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు ఆధునీకరణ దిశగా సాగుతూ ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో మన అగ్రిటెక్ కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగా నేడు మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ ప్రారంభించడం జరిగిందనీ ఆధునిక ఫిచర్స్ తో రైతుల సమయం,ఖర్చు ఆదా చేసుకోవడమే కాకుండా ఇతర రైతులకు స్ప్రే చేయడం ద్వారా అధిక మొత్తంలో సంపాదించే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రముఖ దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ నేడు మన అగ్రిటెక్ లో ఆవిష్కృతమైంది ఈ డ్రోన్ 10లీటర్ల నీటి సామర్థ్యంతో రెండు బ్యాటరీలను అందిస్తున్నారాని, బ్యాటరీలను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3ఎకరాలకు వస్తుందనీ ఒక ఎకరా కేవలం 5 నుండి 7 నిమిషాల వ్యవధిలో పిచికారి చేయడం జరుగుతుందని అయన అన్నారు. మరిన్ని వివరాల కోసం ఎనమాముల లోని మన అగ్రిటెక్ స్టోర్ ను సందర్శించాలని అయన అన్నారు.




## లక్ష డప్పులు వేల గొంతులు విజయవంతం చేయండి

### విమలక్కకు ప్రత్యేక ధన్యవాదాలు

కాజీపేట, వాయిస్ టుడే: ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గత ముప్పై సంవత్సరాలనుండి ఎబిసిడి వర్గీకరణ కొరకు పోరాటం చేసి వర్గీకరణ సాధించిన తరుణంలో.. సాధించిన వర్గీకరణను కొందరు అడ్డు తగలడం సందర్భంగా మంద కృష్ణ మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమం ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేయి గొంతుల పేరుతో చేపట్టడం జరిగింది కావున ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని మాదిగ జాతికి చెందిన డాక్టర్లు, లాయర్లు, విలేకరులు, మేధావులు, రిటైడ్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ప్రతి ఒక్కరు ఈ మహాఉద్యమం పాల్గొనాలని మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ కోరారు. మంగళవారం కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమన్ని ప్రపంచం మొత్తం చూడపోతున్నదని, ఈ యొక్క ఎబిసిడి వర్గీకరణ ఉద్యమం న్యాయబద్ధమైందని అన్ని కులాల, వర్గాల వారు పూర్తి మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దత్తు తెలిపిన అరుణోదయ సాంస్కృత సారథి, తెలంగాణ ప్రజా గొంతుక విమలక్క లక్ష డప్పుల్లో దరువై వేయి గొంతుల్లో గొంతై ఎబిసిడి వర్గీకరణ అమలు జరిగేదాకా పోరాటానికి ముందు ఉంటానని తెలియజేసినందుకు కాజీపేట మాదిగ మహాజనుల వేదిక ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పసునూరి మనోహర్ మాట్లాడుతూ పిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమనికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని, మాదిగల పోరాటం న్యాయమైన పోరాటం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, అడ్వకేట్ కుమ్మరి సాంబయ్య, కుమ్మరి కోటిలింగం, మేకల రవీందర్, బరిగెల వినయ్, సందెళ విజయ్, గాదెపాక రమేష్, ఇమ్మడి రవి, బొక్క స్వామి, బొడ్డు దేవయ్య, మాతంగి నర్సింగరావు, గద్దం అశోక్, గబ్బేట ఎల్లేష్, సిరిపాక కుమార్, కాళేశ్వరం శ్రీకాంత్, రామగిరి శ్రీనివాస్, గబ్బేట కరుణ్, మేకల మల్లికార్జున్, పోగుల రాకేష్, గబ్బేట ఉపేందర్, సిరిపాక ప్రశాంత్, గొర్రె గోపాల్, కుమ్మరి ప్రతాప్, రామంచ సారంగపాని, నిమ్మ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి

### ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసి లో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని.. అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం పని దినాలను అధిగమించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు**

**ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సను అందుబాటులోకి తీసుకురావాలి**

**క్యాన్సర్ రోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలి**

**ఫిజికల్, మెంటల్‌గా ఫీట్‌గా ఉంటే క్యాన్సర్‌ను అధిగమించవచ్చు**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరియు సినీనటి గౌతమి**




ఉమ్మడి వరంగల్ జిల్లా, వాయిస్ టుడే: క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి సినీనటి గౌతమి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు నిర్వహించిన వాక్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కాన్సర్?ని తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని ఎంపీ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వస్తే పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ చికిత్సకు, మందులకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యపానం, ధూమపానం, జంక్ ఫుడ్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. వరంగల్ జిల్లాలో మొదటిసారిగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యాన్ని ఎంపీ డాక్టర్ కావ్య అభినందించారు. అనంతరం సినీనటి గౌతమి మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడినవారు భయపడాల్సిన పనిలేదని, ధైర్యంతో క్యాన్సర్ జయించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి మా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ హరిణి, ప్రతిమ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ రమేష్, మరియు డైరెక్టర్లు డాక్టర్ ప్రతీక్, డాక్టర్ రాహుల్, డాక్టర్ అవినాష్ ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో ఫలితాల మెరుగుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది..?

## లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం , ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో.. మెరుగైన ఫలితాలు సాధించేందుకు, అక్కడ విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. ఇంకా.. గత ఐదేళ్ల కాలంలో విద్యాపరంగా వెనుకబడిన ఎన్ని జిల్లాలను గుర్తించారని, తాజా జనాభా లెక్కల ప్రకారం ఆయా జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ నిష్పత్తి ఏ విధంగా ఉందని ఎంపీ ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలు దేశవ్యాప్తంగా 112 ఉన్నాయని.. అందులో తెలంగాణ నుంచి మూడు జిల్లాలు ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం కలవని తెలిపారు.

విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా, విభిన్న విద్యాసామర్థ్యాలు పెంపొందించేలా 2018లో నీతి ఆయోగ్ ద్వారా.. కార్యక్రమాలు చేపట్టామని, 2020 నుంచి సమగ్ర శిక్షా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా 1,182 రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిల్లో నాణ్యతను పెంపొందించేందుకు 194 హాస్టళ్లకు రూ. 476.16 కోట్లు ఆమోదించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టి, ఓబీసీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాల బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలైన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కీజీబీవీ)లు ప్రవేశపెట్టినట్లు వివరించారు.

లి దేశవ్యాప్తంగా 5,133 కీజీబీవీ పాఠశాలల్లో ప్రస్తుతం 1.93 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు, 1.83 లక్షల ఎస్టి, 46,858 మంది పేద పిల్లలు, 2.59 లక్షల ఓబీసీ, 28,761 మంది ముస్లిం విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు.

లి ఇంకా.. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నేషనల్ మీన్స్, కం మెరిట్ స్కాలర్షిప్ పథకం అమలు చేస్తున్నామని.. ఎంపికైన వారికి ఏడాదికి రూ. 12,000 మంజూరు చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నామని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి కేంద్రమంత్రి వివరించారు.

# హామీలు తప్ప అమలు కానీ జర్నలిస్టుల సమస్యలు

## తిమ్మిడి హనుమంత రావు



పాలేరు, ఫిబ్రవరి 4 ( వాయిస్ టుడే ): మరణాన్ని సవాలుగా తీసుకొని ప్రజల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరులకు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హామీలు తప్ప ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఏఐపికేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు విమర్శించారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమస్యపై సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ....రాజకీయ నాయకులకి, మాఫియాలకు, రౌడీలకు,గుండాలకు సవాలుగా తన కలాన్ని నమ్ముకొని బ్రతుకుతూ ఏ క్షణంలో ఏ వైపు నుండి ప్రమాదం సంభవిస్తుందోనని ఆలోచించకుండా నిజాయితీగా, నిర్భయంగా,ప్రజలకు న్యాయం జరిగే విధంగా,తెల్లవారక ముందే వార్తలు ప్రజలకు వద్దకు చేరుస్తున్న విలేకరులకు ప్రభుత్వాలు హామీలు తప్ప ప్రరిష్కారం చూపడం లేదని ఆరోపించారు.నాయకులు మాత్రం పదవులు పొంది లబ్ధి పొందుతున్నారని ఆగ్రహించారు.ఈ నాటికీ ఇండ్ల స్థలాలు కానీ ఇండ్లుకానీ, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కానీ ఏ ప్రభుత్వాలు ఇవ్వటం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం సొమ్ముతో ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీ లు ఎంతో విలాసమైన జీవితాలు గడుపుతూ ఏసీ కార్లలో పరిపాలన నడిపిస్తూ భోగ భాగ్యాల అనుభవిస్తున్నారని ఆగ్రహించారు. ఏలాంటి పారితోషకం లభించక, జీవన్మరణ సమస్యగా బతుకుతున్న విలేకరులకు రాష్ట్ర మంత్రి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ళు ఇచ్చి గౌరవాన్ని నిలుపుకోవాలని సూచించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విలేకరులకు తగిన న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.లేని యడల విలేకరులకు అండగా నిలిచి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# జిల్లా ఉన్నతాధికారులను కలిసిన ఎంపీజే బృందం

ఖమ్మం, ఫిబ్రవరి 4 ( వాయిస్ టుడే ): మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు షేక్. ఖాసిం నేతృత్వంలో ఎంపీజే బృందం సభ్యులు మంగళవారం కలెక్టరేట్ లో పలువురు జిల్లా ఉన్నత అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర ( క్యాలెండర్లను వారికి అందజేశారు. తొలుత బీసీ సంక్షేమ శాఖ అధికారి బీ. జ్యోతిని కలుసుకొని , క్యాలెండర్ అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్. సన్యాసయ్య ను కలిసి ఆయనకు నూతన సంవత్సరం క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కార్యదర్శి రజబ్ అలీ , జిల్లా కోశాధికారి ఎండి హకీమ్ , సభ్యులు టి.పంతులు , షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక దశలోనే కాన్సర్‌ను అరికట్టాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. వెంకటరమణ

కరీంనగర్, జనవరి 04 (వాయిస్ టుడే): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగాఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కె వెంకటరమణ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి యొక్కలక్షణాలు, తొలి దశలోనే గుర్తించినట్లయితే చికిత్స తీసుకోవాలని తెలియజేశారు.ఆరోగ్య మహిళా పథకంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించడం ప్రధానంగా మహిళల్లో వచ్చే 8 రకాల వ్యాధులు అవి క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోష లోపాలు, మూత్రనాల ఇన్ఫెక్షన్స్, రుతుస్రావ సమస్యలు, మెనూపాస్ నిర్వహణ, లైంగిక వ్యాధుల నిర్వహణ, శరీర బరువు నిర్వహణ మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. వెంకటరమణ తెలియజేశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ చహత్ భాజ్ పాయ్,డా. సుజాత, డీప్యూటీ డీఎం హెచ్ ఓ డా. సనా జవేరియా, ఏంహెచ్ఎన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. వెంకటరమణ వెంకటేశ్వర స్వామి బ్రాంహోత్సవాలలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించారు.



# అన్నదానం మహాదానం

వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 4: అన్నదానం మహాదానమని డీఐఈఓ మదార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని మంగళవారం డీ ఐ ఈ ఓ పరిశీలించారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్న భోజనం అందించేందుకు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతలు ముందుకు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ....విద్యార్థుల ఆకలిని తీర్చేందుకు దాతలు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం గర్వకారణం అని తెలిపారు. పేదల విద్యకు స్థానికుల చేయూత ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు మధ్యాహ్న భోజనం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, నరసయ్య, మల్లయ్య, శివరామకృష్ణ ,రామ్ బ్రహ్మచారి , విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరండి




ఖమ్మం, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని , నెట్ , సెట్, డాక్టరేట్ అర్హతలు వున్న,ఉన్నతమైన అధ్యాపకుల బోధనలో అన్ని మాలిక సదుపాయాలతో వి లసిల్లుతున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి, కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాల సింగరేణి ,కారేపల్లి , తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల సింగరేణి మండలం కారేపల్లి, తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల కారేపల్లి కళాశాలలను అధ్యాపక బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో వారు ముఖాముఖి నిర్వహించి కళాశాలలో ఉన్న సౌకర్యాలు వసతులు డిగ్రీ కోర్సుల ప్రాధాన్యత , ప్రభుత్వ కళాశాలల యొక్క ప్రత్యేకత , డిగ్రీ ప్రవేశ ప్రక్రియ విధానం, కెరీర్ డెవలప్మెంట్ , స్కిల్ డెవలప్మెంట్, క్రీడా సౌకర్యాలు ,సాఫ్ట్ స్కిల్ డెవలప్మెంట్ , ఔత్సాహికత అభివృద్ధి, ఎన్ఎస్ఎస్, హాస్టల్ వసతి మొదలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడ్మిషన్ ప్రక్రియ కొరకు కళాశాలలోని దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని కోరారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఎలాంటి ఖర్చు లేకుండా ఉత్తమంగా డిగ్రీ పూర్తి చేసుకోవడానికి ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చక్కటి అవకాశాలు కల్పిస్తుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జంతు శాస్త్ర ఉపన్యాసకులు రామకుమార స్వామి, రసాయన శాస్త్ర ఉపన్యాసకులు శైలజ, వృక్షశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అశోక్, గణిత శాస్త్ర ఉపన్యాసకులు సాగరిక మరియు ఇందుప్రియ ఝాన్సీ పాల్గొన్నారు.




# తుమ్మల యుగంధర్‌కు ఆత్మీయ శుభాకాంక్షలు అందించిన కాకాని యశ్వంత్

ఖమ్మం , ఫిబ్రవరి 4 ( వాయిస్ టుడే): రాష్ట్ర యువజన నాయకుడు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదినం సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలో వినూత్నరితిలో శుభాకాంక్షలు తెలియజేసిన రైతు కుటుంబం సభ్యుడు. కరువు ప్రాంతమైన మండలాలు తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండల్లలో భక్తారామదాసు ప్రాజెక్టు ద్వారా నీటిని పరించడం వల్ల పంటలు పండుతున్నాయనీ కాకాని యశ్వంత్(బాబి) అనే ఓ రైతు తన అభిమానాన్ని వినుత్న రీతిలో చాటుకున్నాడు.

# యాదవుల విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

## ఎం. వెంకటేష్ యాదవ్



పాలేరు,ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో 6 న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి యాదవులు,రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టు,గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు మెండే వెంకటేష్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మళ్ళిబాబు ఆధ్వర్యంలో జరిగే ఈ సభలో యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యలు చాలా వరకు పరిష్కారం కానున్నాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రలో గత తెరాస ప్రభుత్వంలో యాదవులకు అనేక హామీలు ఇవ్వడం తప్ప ఎప్పుడు న్యాయం చేయలేదని విమర్శించారు. యాదవ,కురుమ కులవృత్తి గొర్రెల పెంపకంను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి,చివరికి మోసం చేశారని ఆగ్రహించారు.గత రాజకీయ పార్టీ చేసిన మోసాలకు మనమంతా బలి అయ్యామని ఆవేదన చెందారు.ప్రస్తుతం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మనమంతా ఐక్యంగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.యాదవులకు సముచిత స్థానం, తగిన ప్రాధాన్యతను శ్రీనన్న కల్పిస్తాడని,అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేస్తాడని భరోసా కల్పించారు.




# అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం, ఫిబ్రవరి 4 ( వాయిస్ టుడే )బీ ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గరికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తుమ్మల యుగంధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన హారిక నాయుడు



ఖమ్మం , ఫిబ్రవరి 4 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగందర్ జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకుడంటే తండ్రిలా ఉండాలె అని చిన్నతనం నుంచే ఓ నిర్వచనానికి వచ్చారు అని ఎదిగినా కొద్దీ తండ్రి వ్యవహార దక్షత, ప్రజా సేవ పట్ల తండ్రి అడుగు జాడల్లో నడుస్తూనే తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు అని ఎవరికేమీ ఆపద వచ్చినానేనున్నాననే అభయాన్నిచ్చి విద్యావంతుడు, సమస్యలపై సత్వరం స్పందించే గుణం యుగేందర్ అని ఆమె అన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 4 ఫిబ్రవరి 2025

## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: కామారెడ్డి మున్సిపల్ కమిషనర్గా సోమవారం రాజేందర్ రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఈయన వరంగల్ అడిషనల్ కమిషనర్గా విధులు నిర్వహించారు. కామారెడ్డి కమిషనర్ గా పని చేసిన స్పందన సంగారెడ్డి మెప్మాలో ఈఓగా విధులు నిర్వహించి ఇక్కడికి వచ్చారు. తిరిగి అదే స్థానానికి వెళ్లారు. ఆమె కామారెడ్డిలో మున్సిపల్ కమిషనర్గా రెండు నెలలు కూడా విధులు నిర్వహించలేకపోయారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కొరకు విరాళం అందజేసిన లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ స్వామి (సాయి రెడ్డి)



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం ఉపాధ్యాయులు 26 జనవరి రోజున భూంపల్లి గ్రామ వాస్తవ్యులైన స్వామి (సాయి రెడ్డి) ఉపాధ్యాయ బృందం అడగగా ఆయన వెంటనే స్పందించి ఆయన విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ప్రధాన ఉపాధ్యాయులు లోకేశ్వర్ ఆధ్వర్యంలో లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి ( సాయి రెడ్డి) ఈరోజు విద్యార్థులకు అల్పాహారానికి అయ్యే ఖర్చు 8600 రూపాయలను విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ కు అందజేశారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ మాట్లాడుతూ అడగగానే విద్యార్థులకు అల్పాహారం అందజేయడం సంతోషకరంగా ఉందని26 జనవరి కి కూడా ఆటల పోటీల్లోవిద్యార్థులకు ప్రైజులు కావాలని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అడగగానే విద్యార్థులకు నేనున్నానని తనకు తోచినంతగా సహకారం అందించడం పట్ల భూంపల్లి గ్రామస్తులు లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డిని అభినందిస్తున్నారు ఈ సందర్భంగా లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాసిగ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని లక్ష్మీ ఆగ్రోఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో. హై స్కూల్ చైర్మన్ స్వప్న రాజా గౌడ్. ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్. ఉపాధ్యాయులు హైమావతి లక్ష్మీనారాయణ ముత్తన్న. ఉమాదేవి. మాలతి. పిటి రమ్య చింతాల లింగం తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో మండలం కొత్త 108 అంబులెన్సు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: రాజంపేట మండలానికి కొత్తగా అందించిన 108 అంబులెన్సు జనవరి నెలలో 127 అత్యవసర కేసులను నిర్వహించి మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించింది. పరిస్థితులను సమర్థంగా నిర్వహిస్తున్న సిబ్బంది ఈ సేవలను 108 అంబులెన్సు సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తూ, రోగులను వేగంగా ఆసుపత్రులకు తరలించి ప్రాణాలను కాపాడుతున్నారు. అత్యవసర వైద్య సిబ్బందిగా జె. రాములు, అక్షర, అలాగే పైలట్లు (డ్రైవర్లు) ప్రశాంత్, సేవలందిస్తున్నారు. ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి 108 అంబులెన్సు సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఉపయోగించుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. గతంలో కామారెడ్డి నుండి వచ్చే అంబులెన్స్ కంటే రాజంపేట మండలానికి అంబులెన్స్ రావడంతో గతం కంటే ఇప్పుడు మెరుగైన సేవలు అందుతున్నాయని రాజంపేట చుట్టుపక్కల తండావాసులు ప్రజలు అర్షద్ వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

### ప్రాణాలు కాపాడటమే ముఖ్యం..

**–అంబులెన్స్ డ్రైవర్ వడ్ల ప్రశాంత్**




ప్రాణాపాయస్థితిలో ఉన్నట్లు సమాచారం ఇస్తే వీలైనంత తొందరగా వెళ్లడానికి ప్రయత్ని స్తాం. ఏదైనా అనుకోని సంద ర్భాల్లో ఆలస్యమైతే బాధితులు కోపగించుకుంటారు. అవేమీ పట్టించుకోకుండా ప్రాణాలను కాపాడాలనే సంకల్పం తో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిస్తాం.

## బాలల రక్షణకే బాల రక్షా భవన్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 4: బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒకసారి ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపల్ సెలెక్ట్ చేసి వారికి మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ రోల్ పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి లో ఉన్న అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరిగింది.పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సీసీటీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన వారు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేవి తెలిసి ఉండాలని అన్నారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బయోఎంజైమ్ ప్లాంట్ ప్రారంభం



మిర్యాలగూడ ఫిబ్రవరి 4( వాయిస్ టుడే ప్రతినిధి ): మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామంలో బోధిధర్మ బయో ఎంజైమ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడలో న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బయో ఎంజైమ్ ప్లాంట్ ను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు,తిప్పన విజయసింహారెడ్డి లు వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ రోగులకు ఉచితంగా పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా బోధిధర్మ ఆయుర్వేద పీఠం డాక్టర్ పండిత్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయుటకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ ఆయుర్వేదము మందులతో ఎంత మొండిరోగా నైనా తగ్గించుకోవచ్చునని ఆయుర్వేదం అనేది పురాతన వైద్యము ద్వారా ఆయుర్వేద వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు మారుతున్న కాలాన్ని బట్టి ఆయుర్వేద వైద్యం మరుగున పడుతున్న సమయంలో డాక్టర్ పండిత్ శ్రీనివాస్ బయో ఎంజైమ్ ప్లాంటును ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలను న్యాచురల్ గా ఆయుర్వేద మందులతో క్యాన్సర్ జబ్బును తగ్గించే ప్రయత్నం అందర%శీ% అభినందించదగ్గ విషయం అని తెలిపారు. ఈ అవకాశాన్ని క్యాన్సర్ రోగులు వారి బంధుమిత్రులు ఉపయోగించుకోవాలని కోరినారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్ గుప్తా, డిసిఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ జెడ్పిటిసి ఆంగోతులు లలిత హాథిరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్మోహన్, బి ఎం ఎస్ డాక్టర్ సుప్రియ, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండా మాధవి, డాక్టర్ మునీర్, మాజీ సర్పంచులు గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి సంతోష్ రాజ్ , భీష్మ, తదితరులు పాల్గొన్నారు



## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 4 : (దేవరకద్ర ) విద్యార్థులు ఆత్మ విశ్వాసం తో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ అన్నారు. సాత్విక మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లేష్ ఆధ్వర్యంలో మంగళ వారం దేవరకద్ర లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులకు గణితం, సాంఘిక శాస్త్రం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం లకు సంబంధి%శీ%చిన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులందరికీ అనువైన పద్ధతి లో స్టడీ మెటీరియల్ తయారు చేయడం జరిగిందని అన్నారు. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువతకు టైలరింగ్, కంప్యూటర్ల లో ఉచితంగా శిక్షణ ను అందించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు సేవలను, విద్యార్థులు, నిరుద్యోగు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనూ కాకుండా ఏకా గ్రతతో చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల జి హెచ్ ఎం నాగేంద్రమ్మ, బాలుర ఉన్నత పాఠశాల జి హెచ్ ఎం రామ లింగం, ఉపాధ్యాయులు పరమేశ్వరి, మాధురి,నాగేశ్వర్ రెడ్డి, పాల్ సుధాకర్ , గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుల సంఘ భవనం పేరుతో సింగరేణి క్వార్టర్స్ కబ్జా

### క్వార్టర్స్ ముందు గల స్థలంపై కన్ను.. అధికారుల కనుసన్నల్లో నిర్మాణ పనులు

### అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు



రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని శిథిలావస్థలో ఉన్నసింగరేణి క్వార్టర్స్ ను కొందరు కుల సంఘ నాయకులు గుట్టు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణాలను చేపట్టారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ ను ఆనుకొని ఉన్న సింగరేణి స్పెషల్ సి.క్లాస్ క్వార్టర్స్ 35,36లను ఆక్రమించారు. కొందరు ప్రజా ప్రతినిధుల అధికారుల ప్రోత్బలంతో వారి కనుసన్నల్లోనే నిర్మాణాలు చేపడుతున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా కుల సంఘ భవనం సాకుతో క్వాటర్స్ ముందుగా ఖాళీగా ఉన్న ఎకరం స్థలంపై కన్నువేసారు. సింగరేణి ఆస్తులు కాపాడవలసిన అధికారులకు బడా బాబులకు ,కుల సంఘాలకు కేటాయించడం పై ప్రజలనుండి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. చిన్నాచితక పనులు చేసుకునే పేద,మధ్యతరగతి వారు చిన్నచిన్న నిర్మాణాలు చేపడితే తొలగించే అధికారులు ఇలా బహిరంగంగా నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలా ఒకే కుల సంఘం కు క్వాటర్స్ కేటాయించడంతో మిగతా కుల సంఘం వారు ఆ దిశగా ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.గత ప్రభుత్వంలో కొందరు నాయకులు సింగరేణి స్థలాలలో ఎలాంటి కట్టడాలు లేకున్నాపట్టాలు పొందినట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సింగరేణి సి.ఎండి బలరాం నాయక్ తగు చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని అన్యాక్రాంతం అవుతున్న సింగరేణి స్థలాలను తిరిగి సంస్థ ఆధీనంలోకి తీసుకోవాలంటూ ప్రజల కోరుకుంటున్నారు

## మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్



రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కార్యాలయం నందు వివిధ విభాగాల పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు100 శాతం వసూలు చేయాలని సూచించారు. పట్టణంలోని ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలని అన్నారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డంప్ యార్డును పరిశీలించి బయోమైనింగ్ నిర్మాణం త్వరగా చేయాలని సూచించారు. అలాగే పట్టణ పరిధిలో నిర్మించే అమృత్ 2.0 కు సంబంధించి ట్యాంకుల నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు నీటి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కడారి ప్రభాస్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(వాయిస్ టుడే): ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కడారి ప్రభాస్ నియమితులయ్యారు. మండలంలోని ముల్కనూరులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే 'వేల గొంతులు లక్ష డప్పుల' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.